



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




2

కేరళ రాష్ట్రం కొల్లం జిల్లాలోని ప్రసిద్ధ అమృతపురి ఆశ్రమాన్ని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శుక్రవారం సందర్శించారు. ఆశ్రమ ప్రాంగణంలోని కాళీ దేవాలయాన్ని, కలరిని సందర్శించిన మంత్రి.. తరువాత శ్రీ మాతా అమృతానందమయి దేవితో ప్రత్యేకంగా సమావేశమై మాత ఆశీస్సులు తీసుకున్నారు.

## ఎన్నిసార్లు వివరణ ఇచ్చినా.. ఏపీ డీఎస్సీపై దుష్ప్రచారం!

అమరావతి (చైతన్య రథం): డీఎస్సీపై ఎన్నోసార్లు వివరణలు ఇచ్చినా కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తూనే ఉన్నారని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. ఈమేరకు ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టింది. "డీఎస్సీ 2025పై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా ఏమాత్రం సంబంధం లేని విషయాలను ప్రస్తావిస్తూ తప్పుడు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. డీఎస్సీ 2025కు సంబంధించిన కేసులపై న్యాయస్థానాల్లో ప్రభుత్వం తన వాదనలను వినిపించిన కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ఆక్షేపణలు వ్యక్తం కాలేదు. ప్రభుత్వ వాదనలకే సమర్థన వచ్చింది. డీఎస్సీ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి వివిధస్థాయిల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లు మూడున్నర వేలకు పైగా వచ్చిన అభ్యంతరాలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాయి. హారిజాంటల్ రిజర్వేషన్, స్పోర్ట్స్ కోటాపైనా అధికారులు పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చారు. డీఎస్సీపై పదే పదే తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సబబు కాదు. రాజకీయాలకతీతంగా, మెరిట్ ఆధారంగా మాత్రమే డీఎస్సీ 2025 నియామకాలు జరిగాయని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది" అని ఫ్యాక్ట్ చెక్ విభాగం పేర్కొంది.

## సరికొత్తగా హస్త కళలు



- ఆధునిక డిజైన్లతో సంస్కృతీ సంప్రదాయల కళారూపాలు
- తయారీలో 770 మంది కళారులకు శిక్షణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ
- రూ.1.35 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- క్లస్టర్ల వారీగా శిక్షణ కార్యక్రమాలు
- 200 మందికి శిక్షణతో పాటు టూల్ కిట్లు అందజేస్తాం
- ఆదాయం, ఉపాధే లక్ష్యంగా హస్త కళాకారులకు శిక్షణ
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత వెల్లడి

5

## పోలవరం క్రెడిట్ ముమ్మాటికీ చంద్రబాబుదే!



- అది ప్రజలందరికీ తెలుసు
- వైఎస్ఆర్, జగన్ రెడ్డిల వల్లే పోలవరం ఇంత ఆలస్యం
- సాగునీటి ప్రాజెక్టుల పేరెత్తే అర్హత జగన్ రెడ్డికి లేదు
- వెలిగొండకు చంద్రబాబు రూ.5,233 కోట్లు ఖర్చు చేస్తే.. జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.841 కోట్లు
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో తెలంగాణ వాసుల్లో వ్యతిరేక భావన నింపిన దుర్మార్గుడు జగన్ : ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టీకరణ

6

## కనెక్ట్.. జెన్ జెడ్!

### సోషల్ మీడియానుంచి స్కిల్ ఎకానమీ వరకూ.. - యువత భవిష్యత్తుపై ఏపీ కొత్త ఫోకస్

యువతతో మాట్లాడటానికి ఒకప్పుడు సభలు, సమావేశాలు, ఉద్యోగ మేళాలు వేదికలైతే.. ఇప్పుడు ఆ స్థానాన్ని సోషల్ మీడియా ఆక్రమించింది. చేతిలోని స్మార్ట్‌ఫోన్‌లోనే సమాచారం, అవకాశాలు, కెరీర్ మార్గాలు, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ మార్కెట్ అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పును గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. యువతతో కమ్యూనికేషన్‌ను కూడా కొత్త తరానికి అనుగుణంగా మార్చే దిశగా అడుగులేస్తోంది. మంత్రులు జెన్ జెడ్‌తో సోషల్ మీడియా ద్వారా మరింతగా అనుసంధానం కావాలని సీఎం చంద్రబాబు సూచించడం ఇందులో భాగమే. యువత రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తోందని, సమకాలీన అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలు కలిగి ఉందని పేర్కొన్న సీఎం.. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలు, అభివృద్ధి పనులను వారికి సమర్థంగా చేరవేయాలని సూచించారు. జెన్ జెడ్ కోరుకునే అవకాశాలపైనా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఇది ముందుకు తెస్తోంది.

3

## ఇది శ్రేణుల విజయం!

### ఇంటింటికి తెలుగుదేశం.. కోటి ఇళ్లకు చేరడంపై లోకేష్ ప్రశంస



"ఇంటింటికీ తెలుగుదేశం-2026" కార్యక్రమం విజయవంతంగా కోటికి పైగా ఇళ్లకు తీసుకెళ్లిన కార్యకర్తలు, నేతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేష్.. ఇది పార్టీ శ్రేణుల విజయంగా అభివర్ణించారు.

2



చైతన్యరథం

# మనకు కృష్ణుడి రక్ష

**కృష్ణాష్టమి సందర్భంగా సీఎం శుభాకాంక్షలు**




అమరావతి (చైతన్య రథం): శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "అధర్మాన్ని అడ్డుకోవడానికి శ్రీ మహావిష్ణువు ఎత్తిన మరో అవతారం శ్రీకృష్ణావతారం. కురుక్షేత్ర మహా సంగ్రామంలో అర్జునుడికి కర్తవ్యబోధతో భగవద్గీతను అందించిన జగద్గురువు. మీకూ మీ కుటుంబానికి ఎల్లవేళలా ఆ శ్రీ కృష్ణుడి రక్ష ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీ కృష్ణ జన్మాష్టమిని వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికి శుభాకాంక్షలు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**పరమాత్ముని ఆశీస్సులతో సుఖసంతోషాలు: లోకేష్**

ధర్మ సంస్థాపనకు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించిన రోజైన శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "భగవద్గీత ద్వారా మానవాళికి కర్తవ్యాన్ని, జ్ఞానాన్ని అందించిన భగవానుడు నిత్య స్మరణీయుడు. భక్తిశ్రద్ధలతో వాడవాడలా జరిగే కృష్ణాష్టమి వేడుకలు ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపుతాయి. లోక కళ్యాణం కోసం దుష్ట శిక్షణ, శిష్టరక్షణ చేసిన శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# అయ్యన్నపాత్రుడికి జన్మదిన శుభాకాంక్షలు: సీఎం

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి 70వ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. అనుక్షణం ప్రజలతో కలిసి ఉంటూ, ప్రజల గురించే ఆలోచిస్తూ, ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ప్రజాసేవకుడిగా ఆయన ఎంతో గుర్తింపు పొందారని అభినందనలు తెలిపారు. అయ్యన్న పాత్రుడు నిండునూరేళ్లూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడిని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# ఇది శ్రేణుల విజయం!

**ఇంటింటికి తెలుగుదేశం.. కోటి ఇళ్లకు చేరడంపై లోకేష్ ప్రశంస**

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో తెలుగుదేశం పార్టీ గొప్ప మైలురాయి సాధించిందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ఇంటింటికీ తెలుగుదేశం-2026" కార్యక్రమం విజయవంతంగా కోటికి పైగా ఇళ్లకు తీసుకెళ్లిన కార్యకర్తలు, నేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంటింటి పర్యటనల్లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను కలిసి వివరించిన తీరు చాలా బాగుంది. కోటి ఇళ్లు సందర్శించడమే కాకుండా ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన తెలుగుదేశం కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.




# అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన లోకేష్

***మాతా అమృతానందమయి దేవితో భేటీ***







అమృతపురి, కొల్లం (చైతన్య రథం): కేరళ రాష్ట్రం కొల్లం జిల్లాలోని ప్రసిద్ధ అమృతపురి ఆశ్రమాన్ని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శుక్రవారం సందర్శించారు. ముందుగా అమృతపురి ఆశ్రమానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలోని కాళీ దేవాలయాన్ని, కలరిని మంత్రి సందర్శించారు. అనంతరం శ్రీ మాతా అమృతానందమయి దేవితో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మాతా అమృతానందమయి దేవి ఆశీస్సులు పొందారు. అనంతరం అమృత విశ్వవిద్యాపీఠం క్యాంపస్‌ను, అమృత ఆయుర్వేద కళాశాలను మంత్రి సందర్శించారు. దాదాపు మూడు గంటలపాటు ఆశ్రమంలో గడిపారు.










# కనెక్ట్.. జెన్ జెడ్!

## సోషల్ మీడియానుంచి స్కిల్ ఎకానమీ వరకూ..
## యువత భవిష్యత్తుపై ఏపీ కొత్త ఫోకస్

యువతతో మాట్లాడటానికి ఒకప్పుడు సభలు, సమావేశాలు, ఉద్యోగ మేళాలు వేదికలైతే..ఇప్పుడు ఆ స్థానాన్ని సోషల్ మీడియా ఆక్రమించింది. చేతిలోని స్మార్ట్‌ఫోన్‌లోనే సమాచారం, అవకాశాలు, కెరీర్ మార్గాలు, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ మార్కెట్ అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పును గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. యువతతో కమ్యూనికేషన్‌ను కూడా కొత్త తరానికి అనుగుణంగా మార్చే దిశగా అడుగులేస్తోంది. మంత్రులు జెన్ జెడ్‌తో సోషల్ మీడియా ద్వారా మరింతగా అనుసంధానం కావాలని సీఎం చంద్రబాబు సూచించడం ఇందులో భాగమే. యువత రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తోందని, సమకాలీన అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలు కలిగి ఉందని పేర్కొన్న సీఎం.. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలు, అభివృద్ధి పనులను వారికి సమర్థంగా చేరవేయాలని సూచించారు. జెన్ జెడ్ కోరుకునే అవకాశాలపైనా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఇది ముందుకు తెస్తోంది.

యువతకు ప్రభుత్వం ఎంత దగ్గరగా ఉందన్నదానికంటే.. వారి భవిష్యత్తుకు ఎన్ని తలుపులు తెరుస్తుందన్నదే అసలు కొలమానం. ఉద్యోగం, నైపుణ్యం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్‌లు, పరిశ్రమలు, స్వయం ఉపాధి.. ఇలా యువత జీవితాన్ని ప్రభావితం చేసే ప్రతి రంగంలో అవకాశాలను పెంచగలిగితేనే ఈ కనెక్ట్ అర్థవంతంగా మారుతుంది. 'యూత్ అవుట్‌రీచ్' మాత్రమే కాదు.. 'యూత్ ఆపర్చునిటీ ఎకానమీ' మరింత అవసరమని గ్రహించిన విజనరీ లీడర్ చంద్రబాబు –కూటమి పాలన ఆరంభంనుంచీ అందుకు అనుగుణంగా అడుగులేస్తూ వస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకోవడం.. నోటిఫికేషన్ కోసం ఎదురు చూడటం.. పరీక్షలు, ఫలితాలు, నియామకాల చుట్టూ తిరగడం.. ఇది తెలుగు రాష్ట్రాల యువతలో అనాదిగా కనిపిస్తున్న దృశ్యం. ప్రభుత్వ ఉద్యోగాలకు ఉండే భద్రత, సామాజిక గౌరవం దృష్ట్యా ఆ ఆకాంక్ష సహజమే. అయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రతి యువకుడికీ ప్రభుత్వోద్యోగం సాధ్యం కాదు కనుకే.. ప్రైవేట్ సెక్టార్, పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఫ్రీలాన్స్, స్వయం ఉపాధి వంటి అనేక మార్గాలకు తలుపులు తెరుస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ దిశలో 2026 ఉద్యోగ క్యాలెండర్ ఒక ముఖ్యమైన అడుగునే చెప్పాలి. మొత్తం 10,060 ప్రత్యక్ష ప్రభుత్వోద్యోగాల భర్తీకి క్యాలెండర్ ప్రకటించగా, దశలవారీగా నియామక ప్రక్రియ కొనసాగుతోంది. సెప్టెంబర్ 15న రెండోదశలో 3,168 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే చేసిన ప్రకటన అందులో భాగాంగానే చూడాలి. ఇది కేవలం ఖాళీల భర్తీగా కాకుండా.. యువతలో 'నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియదు' అనే అనిశ్చితిని తగ్గించే ప్రయత్నం. ఏటా స్పష్టమైన ఉద్యోగ క్యాలెండర్ ఉండటం వల్ల విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను ముందుగానే ప్రణాళిక చేసుకోగలరు. అయితే ఇదే సమయంలో ప్రభుత్వోద్యోగాల సంఖ్యకు మించి ప్రైవేట్‌రంగంలో అవకాశాలు సృష్టించడం మరింత కీలకం.

## డిగ్రీ ఒక అర్హత.. స్కిల్ ఒక ఆయుధం

రాబోయే దశాబ్దంలో ఉద్యోగ మార్కెట్‌లో డిగ్రీకంటే నైపుణ్యానికి ప్రాధాన్యమన్నది ఇప్పటికే కనిపిస్తున్న దృశ్యం. ముఖ్యంగా ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్ వంటి రంగాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ మార్పును ముందుగానే గుర్తించి యువతను భవిష్యత్ ఉద్యోగాలకు సిద్ధం చేయడం రాష్ట్రం నిశ్శబ్ధంగా నిర్దుష్ట ప్రణాళికనే సిద్ధం చేస్తోంది. ఆ ప్రయాణంలో భాగమే –పరిశ్రమలతో భాగస్వామ్యాలను పెంచడం. ఒరాకిల్‌తో కలిసి 4 లక్షల మంది విద్యార్థులకు ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ తదితర ఆధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణనిస్తోన్న కార్యక్రమాన్నీ ఈ కోణంనుంచే చూడాలి. ఇలాంటి కార్యక్రమాల అసలు విలువ –శిక్షణ పొందిన వారి సంఖ్యలో కాదు.. శిక్షణ తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులో కనిపిస్తుంది. ఒక విద్యార్థి ఏఐ నేర్చుకున్నాడా? డేటాను విశ్లేషించగలుగుతున్నాడా? కంపెనీ అవసరాలకు అనుగుణంగా పని చేయగలుగుతున్నాడా? ఉద్యోగం పొందాడా? లేక స్వయంగా ఒక సేవ



**యూత్-స్కిల్ ఎకానమీ : ఏపీ ఫోకస్**

| | |
|---|---|
| **10,060** | 2026లో భర్తీ చేయనున్న ప్రభుత్వోద్యోగాలు |
| **3,168** | రెండో దశలో నోటిఫై చేయనున్న పోస్టులు |
| **4 లక్షలు** | ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ తదితర రంగాల్లో శిక్షణ లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు |
| **రూ.2లక్షల కోట్లు** | ఆమోదం పొందిన తాజా పెట్టుబడి ప్రతిపాదనల విలువ |
| **21,000+** | ఆ పెట్టుబడుల ద్వారా వచ్చే అవకాశమున్న ప్రత్యక్ష ఉద్యోగాలు |
| **ఏఐ+స్కిల్స్** | భవిష్యత్ ఉద్యోగ మార్కెట్కు ప్రధాన |
| **స్టార్టప్+స్వయం ఉపాధి** | ఆయుధాలు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న అవకాశాలు |

లేదా సంస్థను ప్రారంభించాడా? ఇవే భవిష్యత్తులో స్కిల్ ఎకానమీ విజయాన్ని కొలిచే ప్రమాణాలు. అలాంటి దృశ్యాల ఆవిష్కరణకే ఏపీ ఉరకలేస్తోంది.

## ఏఐ వస్తోంది.. యువత సిద్ధమా?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కేవలం టెక్నాలజీ రంగానికి పరిమితం చేయలేం. వ్యవసాయం నుంచి వైద్యం వరకు, బ్యాంకింగ్ నుంచి తయారీ పరిశ్రమ వరకు, విద్య నుంచి పరిపాలన వరకు ప్రతి రంగంలో ఏఐ ప్రభావం పెరగబోతోంది. అందువల్ల భవిష్యత్ యువతకు 'కంప్యూటర్ పరిజ్ఞానం' మాత్రమే సరిపోదు. ఏఐతో కలిసి పనిచేయగల సామర్థ్యం అవసరం. ఇక్కడే విద్యా వ్యవస్థలో మార్పు కీలకం. పాఠ్యపుస్తకాల్లో ఉన్న జ్ఞానాన్ని పరీక్షల్లో రాయడం మాత్రమే కాకుండా.. సమస్యను గుర్తించడం, పరిష్కారం కనుగొనడం, టెక్నాలజీని ఉపయోగించడం, టీమ్‌గా పనిచేయడం, కమ్యూనికేట్ చేయడంవంటి నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంచాలి. ఏపీ విద్యారంగంలో స్పష్టంగా కనిపిస్తోన్న మార్పులివే. రాష్ట్ర అక్షరాస్యత రేటు 2024లో 72.6 శాతం నుంచి 2026లో 82.1 శాతానికి పెరిగిందని తాజా నివేదికలు చెబుతున్నాయి. 2027 సెప్టెంబర్ నాటికి 100 శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుంది. అక్షరాస్యత నుంచి నైపుణ్యానికి.. నైపుణ్యం నుంచి ఉపాధికి వెళ్లే ప్రయాణమే తదుపరి దశ!

## స్టార్టప్.. ఉద్యోగం కోసం మరో మార్గం

జెన్ జెడ్‌కి ఉన్న మరో ప్రత్యేకత 'ఉద్యోగం కావాలి' అన్న ఆలోచనతో పాటు 'ఏదైనా కొత్తగా చేయాలి' అనే ఆలోచన కూడా బలంగా ఉండటం. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఏఐ టూల్స్, ఈ–కామర్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఫిన్‌టెక్, అగ్రిటెక్‌వంటి రంగాలు చిన్న పట్టణాల యువతకూ కొత్త అవకాశాలను తెచ్చాయి. ఏపీలో పెట్టుబడులు పెరుగుతున్న కొద్దీ స్థానిక యువతకు ఉద్యోగాలు మాత్రమే కాకుండా.. చిన్న వ్యాపారాలు, సప్లయర్ నెట్‌వర్క్‌లు, సర్వీస్ సంస్థలు, స్టార్టప్‌లకు కూడా అవకాశాలు పెరుగుతాయి. ఇటీవల రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 21 వేలకుపైగా ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం నమ్మకంగానే చెబుతోంది. పెద్ద పరిశ్రమ వచ్చినచోట కేవలం ఆ పరిశ్రమలోనే ఉద్యోగాలు రావు. రవాణా, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, మెయింటెనెన్స్, సెక్యూరిటీ, ఫుడ్ సర్వీసెస్, డిజిటల్ సేవలు, చిన్న పరిశ్రమలు.. అనేక అనుబంధ రంగాలు అభివృద్ధి చెందుతాయి. అంటే ఒక పెట్టుబడి వెనుక అనేక ఉపాధి అవకాశాల గొలుసు సహజం. ఈ గొలుసులో స్థానిక యువతను భాగస్వాములను చేయడంపైనే కూటమి సర్కారు ఫోకస్ కనిపిస్తోంది.

## గ్రామీణ యువతకూ అదే ఛాన్స్

స్కిల్ ఎకానమీ అంటే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతివంటి నగరాల్లోని యువతకు మాత్రమే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాల యువతకూ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యముండాలి. ఈ ఆలోచనతోనే డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఈ–కామర్స్ వంటి రంగాలపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. మరోపక్క –స్కిల్ సెంటర్లను కేవలం శిక్షణ కేంద్రాలుగా కాకుండా.. 'ట్రైనింగ్ టు ఎంటర్‌ప్రైజ్' కేంద్రాలుగా మార్చాల్సిన ప్రణాళికలపైనా దృష్టి పెట్టింది. శిక్షణతో పాటు బ్యాంకు రుణం, మెంటరింగ్, మార్కెట్ యాక్సెస్, డిజిటల్ మార్కెటింగ్, పరిశ్రమలతో అనుసంధానిస్తే.. –యువత స్వయం ఉపాధి దిశగా దూసుకెళ్లగలదన్నది ప్రభుత్వ యోచన. ఆ దిశగానూ రాష్ట్రం బలమైన అడుగులేస్తోంది. ఇటీవల బీసీ యువతలో బీ.ఫారమ్, డీ.ఫారమ్ పూర్తిచేసిన వారికి జనరిక్ ఫార్మసీ దుకాణాల ఏర్పాటుకు రూ.4 లక్షల వరకు సబ్సిడీ అందించే పథకాన్ని రాష్ట్రం ప్రకటించడం కూడా స్వయం ఉపాధివైపు తలుపులు తెరుస్తున్నట్టే.

## సోషల్ మీడియా.. ప్రచార వేదిక కాదు, అవకాశాల వేదిక కావాలి

ఇక్కడే ముఖ్యమంత్రి సూచనకు అసలు ప్రాధాన్యం కనిపిస్తుంది. జెడ్ జెడ్ ఉన్న చోట ప్రభుత్వం ఉండాలి. కానీ ప్రభుత్వం అక్కడ కనిపించడం మాత్రమే కాదు.. యువతకు ఉపయోగపడే సమాచారాన్ని అందించాలి. ఏ జిల్లాలో ఏ కంపెనీ పెట్టుబడి పెడుతోంది? ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి? ఏ స్కిల్ నేర్చుకుంటే ఆ ఉద్యోగానికి అర్హత వస్తుంది? ఏ కోర్సులు ఉచితం? ఎక్కడ శిక్షణ లభిస్తుంది? స్టార్టప్ ప్రారంభించడానికి ఏ పథకాలున్నాయి? రుణం ఎలా పొందాలి? విదేశీ ఉద్యోగాలకు ఏ నైపుణ్యాలు అవసరం? ఏఐలో ఉచితంగా నేర్చుకునే అవకాశాలు ఏమిటి? ఇలాంటి సమాచారం ఒక యువకుడి మొబైల్‌లోకి చేరితే.. సోషల్ మీడియా నిజమైన ప్రజా సేవా వేదికగా మారుతుంది. మంత్రులు, ప్రభుత్వ శాఖలు కూడా తమతమ రంగాల్లో 'యూత్ డ్యాష్‌బోర్డ్' తరహాలో అవకాశాలను అందుబాటులోకి తెస్తే మరింత ప్రయోజనం ఉంటుంది. ఉద్యోగం, స్కిల్, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, స్టార్టప్, స్కాలర్‌షిప్.. అన్నీ ఒకే డిజిటల్ వేదికపై కనిపించేలా చేసి.. యువతకు ప్రభుత్వ వ్యవస్థను మరింత చేరువ చేయాలన్నది ముఖ్యమంత్రి దిశానిర్దేశంలోని అంత:సూత్రం!

## ఇదే నిజమైన స్కిల్ ఎకానమీ.

ఏపీ ఇప్పటికే పెట్టుబడులు, పరిశ్రమలు, టెక్నాలజీ, విద్య, ఉద్యోగాల దిశగా పలు అడుగులు వేస్తోంది. ఇప్పుడు ఆ అడుగులన్నింటినీ ఒకే లక్ష్యంతో అనుసంధానం చేయాల్సిన సమయం. 'ఏపీకి పెట్టుబడులు రావాలి' అన్న లక్ష్యానికి పక్కనే 'ఏపీ యువతకు అవకాశాలూ రావాలి' అనే లక్ష్యాన్నీ నెరవేర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఎందుకంటే ఒక రాష్ట్రం అభివృద్ధిని కొత్త రోడ్లు, కొత్త భవనాలు, కొత్త పరిశ్రమలతో మాత్రమే కొలవలేం. ఆ రాష్ట్ర యువకుడు తన స్వగ్రామంలోనే తన భవిష్యత్తును నిర్మించుకోగలుగుతున్నాడా? ఒక యువతి తన నైపుణ్యంతో ప్రపంచ మార్కెట్‌కు సేవలు అందించగలుగుతున్నదా? ఒక విద్యార్థి చదువు పూర్తయ్యేలోపే తన కెరీర్ దిశను నిర్ణయించుకోగలుగుతున్నాడా? ఒక యువ పారిశ్రామికవేత్తకు తొలి అడుగు వేయడానికి అవసరమైన సహాయం లభిస్తున్నదా? ఈ ప్రశ్నలకు 'అవును' అనే సమాధానం వచ్చిన రోజే నిజమైన సాధికారత సాధించినట్టు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సందర్భాలలో వ్యక్తం చేసిన, చేస్తున్న ఆకాంక్ష కూడా ఇదే. రాష్ట్రాన్ని ఆ స్థాయికి తీసుకురావాలన్న తపనను అనేక సందర్భాలలో వ్యక్తం చేయాడాన్ని ఇక్కడ ప్రస్తావించుకోవాలి. ఆ దిశగానే పాలనా అడుగులు, ప్రణాళికలూ సాగుతున్నాయని చెప్పడానికి ఎలాంటి సందేహాలూ అక్కర్లేదు.

ఉద్యోగం కోసం యువత ప్రభుత్వాన్ని వెతకడం కాదు.. అవకాశాల కల్పనకు యువతతో ప్రభుత్వమే కనెక్టవ్వాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలోని లోతైన అంశంగా కనిపిస్తోంది. విజనరీ లీడర్ సూచిస్తోన్న దిశగా ఏపీ వేస్తున్న ప్రతి అడుగూ.. రేపటి యువ ఆంధ్రప్రదేశ్‌కు కొత్త పునాది కాకపోదు!

# కోటి ఇళ్ల మైలురాయి దాటి..

# 'ఇంటింటికీ తెలుగుదేశం' కొత్త చరిత్ర

- కేవలం 40 రోజుల్లోనే కోటి ఇళ్ల సందర్శనల రికార్డు
- రాష్ట్రంలోని మొత్తం ఇళ్లలో 73.6 శాతం ఇళ్ల సందర్శనలు పూర్తి చేసిన పార్టీ నేతలు, శ్రేణులు
- కార్యకర్తల క్షేత్రస్థాయి భాగస్వామ్యంపై జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ హర్షం
- కార్యకర్తల శ్రమ, అంకితభావానికి ఇది నిదర్శనమని యువనేత ప్రశంసలు
- కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అమరావతి (చైతన్యరథం): రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన అసాధారణ అభివృద్ధిని, ప్రజలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకూ చేరవేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం–అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ కార్యక్రమం శుక్రవారం 40వ రోజుకు చేరుకునే నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఇళ్ల సందర్శన మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. 40వ రోజున అదనంగా మరో 1.30 లక్షల ఇళ్లను సందర్శించడంతో మొత్తం సందర్శనల సంఖ్య కోటికి చేరింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1,35,91,105 ఇళ్లు ఉండగా, ఇప్పటివరకు సందర్శించిన ఇళ్ల సంఖ్య మొత్తం ఇళ్లలో 73.6 శాతానికి చేరడం విశేషం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గాన్ని కూడా మినహాయించకుండా ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా కొనసాగుతోంది.

**కార్యకర్తల అంకితభావానికి నిదర్శనం.. సరికొత్త రికార్డులు**

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పార్టీ శ్రేణుల విస్తృత భాగస్వామ్యంతో నిరంతరాయంగా దూసుకుపోతోంది. ఈ 40 రోజుల్లో నమోదైన కొన్ని మైలురాళ్లు:

ఒకే రోజులో అత్యధికంగా 19,405 బూత్‌లలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక గరిష్ఠ రికార్డు.

ఒకే రోజులో ఏకంగా 28,397 మంది కార్యకర్తలు క్షేత్రస్థాయి పర్యటనల్లో పాల్గొని సరికొత్త రికార్డు సృష్టించారు.

క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త సగటున రోజుకు 12 ఇళ్లను సందర్శిస్తున్నారు. మొదటి వారం తర్వాత నుంచి ఈవేగం ఎక్కడా తగ్గకుండా స్థిరంగా కొన సాగుతుండటం పార్టీ శ్రేణుల క్రమశిక్షణకు నిదర్శనం.

ఆగస్టు 8వ తేదీన ఒకే రోజులో అత్యధికంగా 3,51,229 ఇళ్లను సందర్శించారు.

అలాగే ఒకే గంటలో అత్యధికంగా 48,899 ఇళ్లను సందర్శించిన ఘనత కూడా టీడీపీ కార్యకర్తలకే దక్కింది.



మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత భాగస్వామ్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం–2026' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుంది.

**ప్రతి ఇంటి సందర్శనకు డిజిటల్ ధ్రువీకరణ**

ఈ పర్యటనల్లో ఎక్కడా ఎలాంటి తప్పులకు తావులేకుండా ప్రతి సందర్శనను మై టీడీపీ యాప్‌లో తప్పనిసరిగా టీడీపీ శ్రేణులు నమోదు చేస్తున్నారు. సందర్శించిన ఇళ్లలో 82 శాతం ఇళ్లను ఫొటో ఆధారంగా డిజిటల్ పద్ధతిలో ధ్రువీకరించారు. కచ్చితమైన లెక్కలు, పూర్తి పారదర్శకతతో ఈ కార్యక్రమం జరుగుతుండటం విశేషం.

**ప్రజలు-ప్రభుత్వం మధ్య బలమైన వారధిగా..**

టీడీపీ ఇంటింటి పర్యటనల్లో కేవలం ప్రభుత్వ విజయాలను వివరించడమే కాకుండా.. ప్రతి కుటుంబం నుంచి వస్తున్న స్పందన, వారి స్థానిక సమస్యలు, అవసరాలను కూడా పార్టీ శ్రేణులు యాప్‌లో డిజిటల్‌గా నమోదు చేస్తున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఈ క్షేత్రస్థాయి సూచనలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఈ కార్యక్రమం ఒక బలమైన వారధిలా నిలుస్తోంది.

**కార్యకర్తల శ్రమ, అంకితభావానికి ప్రతీక: యువనేత నారా లోకేష్**

కేవలం 40 రోజుల్లోనే కోటి ఇళ్ల మైలురాయిని చేరుకోవడంపై పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ హర్షం వ్యక్తంచేస్తూ,క్షేత్రస్థాయిలో అహో రాత్రులు శ్రమిస్తున్న టీడీపీ శ్రేణులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ఘనత వెనుక ప్రతి టీడీపీ కార్యకర్త కృషి, అంకితభావం, క్రమశిక్షణ కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఎండ, వానలను లెక్కచేయ కుండా ప్రతి గడపకు వెళ్లి కుటుంబాలను కలుసు కుంటూ, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసు కుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతిబూత్‌లో సమన్వ యంతో పనిచేస్తూ, ఇంటింటి సందర్శనలను యాప్ లో నమోదుచేయడం,ఫొటోల ద్వారా ధ్రువీకరించడం వంటి సాంకేతిక ప్రక్రియలను కూడా కార్యకర్తలు సమర్థవంతంగా అమలుచేశారని తెలిపారు. రోజువారీ లక్ష్యాలను క్రమం తప్పకుండా పూర్తిచేస్తూ, లక్షలాది కుటుంబాలకు చేరువ కావడంలో కార్యకర్తలు చూపిన పట్టుదల అభినందనీయమన్నారు. కోటి ఇళ్ల మైలురా యి కేవలం ఒక సంఖ్య కాదు.. లక్షలాది టీడీపీ కార్య కర్తల శ్రమ, సమయం,సమన్వయం, అంకితభావానికి ప్రతీక. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలిసిన ప్రతి కార్యకర్తకు, ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాము లైన ప్రతి నాయకుడికి నారా లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ఈ విజయం కార్యకర్తలదే: పల్లా శ్రీనివాసరావు**

కేవలం 40 రోజుల్లోనే కోటి ఇళ్ల మైలురాయిని చేరుకోవడంపట్ల టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు హర్షం వ్యక్తంచేస్తూ,ఈ ఘనత సాధించిన పార్టీ నాయకులు,కార్యకర్తలను అభినందించారు. కోటి ఇళ్ల సందర్శన వెనుక కార్యకర్తల అంకితభావం, క్రమశిక్ష ణ, నిరంతర క్షేత్రస్థాయి కృషికీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని,ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారని తెలిపారు. కోటి ఇళ్ల మైలురాయి టీడీపీ కార్యకర్తల శ్రమకు ప్రతీక అని, ఈ విజయం పూర్తిగా పార్టీ శ్రేణులదేనని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.

# ధర్మాన్ని రక్షిస్తే.. ఆ పరమాత్ముడే మనల్ని రక్షిస్తాడు

- కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర
- మచిలీపట్నంలో పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహణ

మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణాష్టమి అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది సమాజానికిచ్చే ఒక గొప్ప సందేశమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. బందరుకోట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులకు నైవేద్యం సమర్పించారు. ఆలయానికి వచ్చేసిన భక్తులతో కోలాటం, కర్రసాము నిర్వహించారు. ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. గొడుగుపేటలో శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ఉన్న పిల్లల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక పోటీలు, నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్నారు. బాల గోపాలునితో సరదాగా గడిపారు. బృందావన్ థియేటర్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. సర్కిల్ పేట సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకున్నారు.




ఆర్.గొల్లపాలెం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భక్తులకు భోజనం వడ్డించారు. సర్కిల్ పేటలోని మంత్రి గోశాలలో గోవులకు పలహారం అందించారు.

నిజాంపేట బొమ్మలమెడ ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేణుగానంతో జగమంతా మురిపించిన బాల గోపాలుని కృపతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. లోకంలో అధర్మం పెరిగిపోయినప్పుడు, ధర్మాన్ని రక్షించడానికి మరియు దుష్టులను శిక్షించడానికి భగవంతుడు అవతరిస్తాడనే భరోసాయే ఈ కృష్ణాష్టమి వేడుకలన్నారు. సమస్త మానవాళికి ధర్మ మార్గాన్ని, కర్మ సిద్ధాంతాన్ని భగవద్గీత రూపంలో అందించిన జగద్గురువు, శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమే శ్రీకృష్ణ జన్మాష్టమి. అలాంటి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. సమాజంలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ జన్మాష్టమిని జరుపుకుంటున్నాం. ఇలాంటి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని, ఆ గోపాలకృష్ణుని కృపాకటాక్షాలు పొందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# సరికొత్తగా హస్త కళలు

- ఆధునిక డిజైన్లతో సంస్కృతీ సంప్రదాయల కళారూపాలు
- తయారీలో 770 మంది కళాకారులకు శిక్షణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ
- రూ.1.35 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- క్లస్టర్ల వారీగా శిక్షణ కార్యక్రమాలు
- 200 మందికి శిక్షణతో పాటు టూల్ కిట్లు అందజేస్తాం
- ఆదాయం, ఉపాధే లక్ష్యంగా హస్త కళాకారులకు శిక్షణ
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత వెల్లడి





అమరావతి (చైతన్యరథం): మారుతున్న అభిరుచులు, హస్త కళలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్త కళాకారులకు మెరుగైన జీవనం, ఆర్థిక భరోసా కలిగించేలా చర్యలు చేపట్టాయి. హస్త కళారూపాల తయారీలో మరింత ప్రావీణ్యం పెంపొందించడంతో పాటు ఆధునిక డిజైన్ల తయారీలో శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.35 కోట్లను వెచ్చించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళారూపాలను తయారు చేస్తున్న 770 మంది హస్త కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టనుంది. ఇందుకోసం శిక్షణా కార్యక్రమాలు ఆయా కళారూపాలను బట్టి నెల, రెండు నెలల పాటు ఇవ్వనున్నారని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలో చేతివృత్తులకు అండగా నిలవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇప్పుడు హస్త కళాకారులకు కూడా ఆర్థిక భరోసా కలిగేలా ఆయా కళారూపాల తయారీలో మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ప్రఖ్యాతిగాంచిన హస్త కళారూపాలను తయారీ చేస్తున్న కళాకారులను గుర్తించి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఈ శిక్షణల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ. 1.35 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 1.01 కోటి నిధులు విడుదలయ్యాయన్నారు. రాష్ట్రంలో ఆయా క్లస్టర్లలో ఉన్న హస్త కళాకారులకు రెండు విధాలుగా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ), డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా నెల, రెండు నెలల శిక్షణ ఇవ్వనున్నామన్నారు. గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ) రెండు నెలలు, డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) నెల రోజుల పాటు శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ)లోని కొయ్యబొమ్మల తయారీకి కూడా రెండు నెలల పాటు ఇవ్వనున్నామన్నారు.

## 200 మందికి శిక్షణతో పాటు పనిముట్లు

గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా చెక్క బ్లాక్ తయారీ, కలంకారి బ్లాక్ ప్రింటింగ్, దుర్గి రాతి శిల్పం, అగరుబత్తి తయారీ, తాటి ఆకుల కళ, కొబ్బరి చిప్పల కళ, శ్రీకాళహస్తి కలంకారి వంటి హస్తకళలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా చెక్క శిల్పం, టెర్రకోట బొమ్మలు, లేస్/హ్యాండ్‌మేడ్ నిటెడ్ గూడ్స్, అల్లగడ్డ రాతి శిల్పం, శ్రీకాళహస్తి కలంకారి, వెదురు-చెరకు కళలు, సవర గిరిజన చిత్రకళ, బొబ్బిలి వీణ, ఇమిటేషన్ జ్యువెలరీ, తదితర కళారూపాల తయారీపై మరో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. వారిలో అనంతపురం, పల్నాడు, అనకాపల్లి క్లస్టర్లకు చెందిన 50 మంది చొప్పున 200 మంది అరటి ఫైబర్, చెరకు-వెదురు, వుడ్ టర్నింగ్, ల్యాకర్‌వేర్, దుర్గి రాతి శిల్ప కళాకారులకు శిక్షణతో పాటు ఇంప్రూవుడ్ టూల్ కిట్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ (ఐటీడీపీ) ద్వారా పనిముట్లు పంపిణీ చేయనున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, అనకాపల్లి, డా. బీఆర్. అంబేద్కర్ కోనసీమ, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, తూర్పు గోదావరి, నంద్యాల, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనంతపురం, పల్నాడు తదితర జిల్లాల్లోని కళాకారులకు ఉపయోగపడనున్నాయని మంత్రి తెలిపారు.

## కళాకారుల ఆదాయం పెంపే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, కళాకారుల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. సంప్రదాయ కళలను కాపాడుతూ ఆధునిక డిజైన్లు, మెరుగైన శిక్షణ, నాణ్యమైన పనిముట్లు అందించడం ద్వారా హస్తకళాకారులకు ఆర్థికంగా మరింత వెన్నుదన్నుగా ఉండేలా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. త్వరలోనే ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు వెల్లడించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

## మంత్రి నిమ్మల కృష్ణాష్టమి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలంద రికీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభా కాంక్షలు తెలిపారు. ధర్మ పరిరక్షణ కోసం శ్రీకృష్ణుడు అవతరించిన పవిత్రమైన రోజే కృష్ణాష్టమి అని మంత్రి పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు, ఆయన చూపిన ధర్మం, మార్గం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవి తాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆయురారో గ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాం క్షించారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడి సందేశాలను ఆచరిస్తూ ధర్మబద్ధమైన సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

# ఇథనాల్ శానిటైజర్ల దుర్వినియోగం

- లైసెన్స్ మినహాయింపు ఎత్తివేయాలి
- కేంద్రానికి రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ లేఖ

అమరావతి (చైతన్యరథం): ఇథనాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్లను కొందరు మద్యానికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తున్న నేపథ్యంలో.. వాటి విక్రయాలపై నియంత్రణ అవసరమని రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ పీ. అరుణ్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు కొవిడ్ సమయంలో శానిటైజర్ల నిల్వ, విక్రయాలకు ఇచ్చిన లైసెన్స్ మినహాయింపును ఇథనాల్ ఆధారిత శానిటైజర్లకు వర్తించకుండా ఉపసంహరించాలని కోరుతూ డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ (ఇండియా)కు లేఖ రాశారు.

కొవిడ్ సమయంలో శానిటైజర్ల సులభ లభ్యత కోసం కేంద్ర ప్రభుత్వం 2020 జూలైలో ఎస్.ఓ. 245(ఈ) నోటిఫికేషన్ ద్వారా వాటి నిల్వ, విక్రయాలకు సేల్ లైసెన్స్ నుంచి మినహాయింపు ఇచ్చిందని అరుణ్‌బాబు తెలిపారు. ప్రస్తుతం ఈ మినహాయింపును కొందరు దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో మద్యానికి బదులుగా ఇథనాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్లను కొందరు వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ఈ నేపథ్యంలో తనిఖీలు, దాడులు జరిపి కొన్ని రిటైల్ మెడికల్ షాపులు ఇథనాల్ ఆధారిత శానిటైజర్లను పెద్ద మొత్తంలో విక్రయించినట్లు గుర్తించామన్నారు. విజయవాడ పటమటలోని సాయి వెంకటేశ్వర ఫార్మసీ అండ్ సర్జికల్‌కు సంబంధించిన బిల్లులను స్వాధీనం చేసుకున్నామని, వాటి ప్రకారం ఏడాదిన్నర కాలంలో సుమారు 33,586 ఇథనాల్ 70 శాతం వీవీ (100 ఎంఎల్) సీసాలను కొనుగోలు చేసి విక్రయించినట్లు వెల్లడైందని పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో మూడు రిటైల్ విక్రయ కేంద్రాలపై లైసెన్స్ రద్దు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కొవిడ్ సమయంలో ఇచ్చిన మినహాయింపు నాలుగేళ్ల తర్వాత కూడా కొనసాగుతుండటం వల్ల ఇథనాల్ ఆధారిత శానిటైజర్ల దుర్వినియోగానికి అవకాశం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మార్కెట్‌లో ఇథనాల్ లేని ప్రత్యామ్నాయ హ్యాండ్ శానిటైజర్లు అందుబాటులో ఉన్నందున.. ఇథనాల్ ఆధారిత శానిటైజర్ల నిల్వ, విక్రయాలకు సేల్ లైసెన్స్ నుంచి ఇచ్చిన మినహాయింపును ఉపసంహరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని పీ. అరుణ్‌బాబు కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎస్.ఓ. 245(ఈ) నోటిఫికేషన్‌ను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలి

- తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి
- కేఆర్ఎంబీ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): శ్రీశైలం జలాలను తెలంగాణ రాష్ట్రం విద్యుత్ ఉత్పత్తికి వినియోగించడంపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని 11వ షెడ్యూల్‌లోని 2, 3 పేరాలకు అనుగుణంగా నీటి వినియోగం ఉండాలని తెలంగాణ రాష్ట్రానికి స్పష్టం చేసింది.

సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి అవసరాల మధ్య విరుద్ధ పరిస్థితులు ఏర్పడినప్పుడు తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని కేఆర్ఎంబీ తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జలాలను విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణ రాష్ట్రం వినియోగించడాన్ని వెంటనే నిలిపివేయాలని కేఆర్ఎంబీ ఆదేశించింది. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగా న్ని చేపట్టాలని స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తాగునీటి అవసరాలకే ప్రాధాన్యతనిస్తూ శ్రీశైలం జలాలను వినియోగించాలని కేఆర్ఎంబీ సూచించింది. ప్రజల తాగునీటి అవసరాలకు అవసరమైన నీటిని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, నదీ జలాల వినియోగంలో చట్టబద్ధమైన నిబంధనలు, ప్రాధాన్యతా క్రమాన్ని రెండు రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

చైతన్యరథం

# పోలవరం క్రెడిట్ ముమ్మాటికీ చంద్రబాబుదే!

- అది ప్రజలందరికీ తెలుసు
- వైఎస్ఆర్, జగన్‌రెడ్డిల వల్లే పోలవరం ఇంత ఆలస్యం
- సాగునీటి ప్రాజెక్టుల పేరెత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదు
- వెలిగొండకు చంద్రబాబు రూ.5,233కోట్లు ఖర్చు చేస్తే... జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.841 కోట్లు
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో తెలంగాణ వాసుల్లో వ్యతిరేక భావన నింపిన దుర్మార్గుడు జగన్
- ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): రాయలసీమ మొదలుకుని ఉత్తరాంధ్ర వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రతిసారీ రాష్ట్రంలో సాగునీటి రంగానికి కొత్త కళ, కొత్త వెలుగులు వస్తాయన్నారు. నిలిచిపోయిన ప్రాజెక్టులను పరుగులు పెట్టించే సమర్థత, సంకల్పం ఆయనకే సొంతం. ఎందరో ముఖ్యమంత్రులను చూశాం కానీ, ప్రాజెక్టులపై ఇంతటి అంకితభావం ఉన్న నాయకుడు మరొకరు లేరు. రాయలసీమకు అదనపు జలాలు తీసుకురావాలని సంకల్పించిన మహనీయుడు నందమూరి తారక రామారావు. ఆ మహానుభావుడి ఆశయాలను, ఆకాంక్షలను నేడు క్షేత్రస్థాయిలో నిజం చేసి చూపిస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు. రాయలసీమలోని ఉమ్మడి కర్నూలు, అనంతపురం, చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాల దాహార్తిని, సాగునీటి కష్టాలను తీర్చే జీవనాడి హంద్రీ-నీవా ప్రాజెక్టు పూర్తికి కట్టుబడిఉన్నాం. 2024లో అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలోనే దాదాపు రూ.8,000 కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టుల పనులను శరవేగంగా ముందుకు తీసుకెళున్నాం. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసమే రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిగా గాలికొదిలేసి, ఐదేళ్లలో కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే విదిల్చింది. సీమ ప్రజల ప్రయోజనాలను వైఎస్సార్సీపీ తుంగలో తొక్కింది. రాయలసీమను సస్యశ్యామలం చేసి, కరవును శాశ్వతంగా తరిమికొట్టేందుకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

### ఆ అర్హత జగన్‌కు లేదు

ఉమ్మడి ప్రకాశం జిల్లా (నేటి మార్కాపురం ప్రాంతం) ప్రజల 30 ఏళ్ల చిరకాల స్వప్నాన్ని నిజం చేస్తూ కృష్ణా జలాలను అందించిన ఘనత, అలాగే ఉత్తరాంధ్ర ప్రజల దాహార్తి, సాగునీటి అవసరాలు తీర్చేందుకు గోదావరి జలాలను అక్కడికి తరలించిన తొలి నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబేనని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శతాబ్దాలుగా కరువుతో అల్లాడుతూ, కనీసం తాగడానికి గుక్కెడు నీరు లేక, పంటలు పండక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులకు గోదావరి, కృష్ణా జలాలను మళ్లించి ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారు. మొన్న వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేస్తే, నిన్న పోలవరం నుంచి గోదావరి నీళ్లను ఉత్తరాంధ్రకు తరలిస్తే... ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి అండ్ కో విషం జిమ్ముతోంది. తామేదో చేసేశామని, చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారని అవాకులు చవాకులు పేలడం హాస్యాస్పదం. ఈ రాష్ట్రంలో రాయలసీమ అయినా, కోస్తా అయినా, ఉత్తరాంధ్ర అయినా సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత, నైతిక హక్కు ఒక్క చంద్రబాబుకి మాత్రమే ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయి. ఏ ఒక్క ప్రాజెక్టుకూ సరైన నిధులు విడుదల చేయకుండా, పనులను స్తంభింపజేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. 1996లో వెలుగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసింది చంద్రబాబు నాయుడే. మళ్లీ 2026లో ఆయన చేతుల మీదుగానే ఉమ్మడి ప్రకాశం/మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు విడుదలయ్యాయి. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు హయాంలో మొత్తం రూ. 5,233 కోట్లు వెచ్చించారు. 1996 నుంచి 2004 వరకు: రూ. 430 కోట్లు, 2014 నుంచి 2019 మధ్య: రూ. 1,814 కోట్లు, 2024 నుంచి ఇప్పటివరకు: రూ. 2,989 కోట్లు ఖర్చుపెట్టారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో రూ. 1,126 కోట్లు, ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి హయాంలో కేవలం రూ. 841 కోట్లు విదిల్చింది. రూ. 5,233 కోట్లు ఖర్చు పెట్టి, ప్రాజెక్టును రాత్రింబవళ్లు పరుగులు పెట్టించి, రైతులకు, ప్రజలకు కృష్ణా జలాలు అందించిన చంద్రబాబు నాయుడు గొప్పా? లేక తన ఐదేళ్ల పాలనలో కేవలం రూ. 841 కోట్లు ఖర్చు చేసి, పనులు పూర్తి కాకుండానే ఏదో జాతికి అంకితం చేశామని కల్లబొల్లి మాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి గొప్పా? ఇందులో అసలైన "క్రెడిట్ చోరీ" ఎవరిదో ప్రజలే ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రాజెక్టుల విధాత చంద్రబాబు నాయుడుపై బురదజల్లే కుట్రలను ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని కాలవ శ్రీనివాసులు తేల్చిచెప్పారు.

### అసలైన క్రెడిట్ చోరులు జగన్ ముఠానే

రాష్ట్రంలో ఎక్కడ ఏ మంచి జరిగినా దాన్ని తమ ఖాతాలో వేసుకోవడం వైఎస్సార్సీపీకి అలవాటైపోయిందని కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతల ద్వంద్వ వైఖరిని, జగన్మోహన్ రెడ్డి సాగునీటి రంగ ద్రోహాన్ని లెక్కలతో సహా ఎండగట్టారు. మంచి చేయడం చేతకాదు, మంచి పనుల గురించి కనీస ఆలోచన కూడా చేయరు. కానీ చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమించి చేసిన, చేస్తున్న అభివృద్ధిని మాత్రం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నారు. క్రెడిట్ చోరీకి ఉన్న తాపత్రయంలో కనీసం 10 శాతమైనా అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులపై పెట్టి ఉంటే రాష్ట్రానికి ఈ గతి పట్టేది కాదు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా, వివాదాస్పదంగా మార్చారని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో జగన్మోహన్ రెడ్డి చేసిన నాటకాల వల్ల రాయలసీమకు ఒక్క పైసా ప్రయోజనం కలగలేదు. తీవ్ర కరవు పీడిత ప్రాంతాలైన కర్నూలు పశ్చిమ తాలూకాలకు గానీ, అనంతపురానికి గానీ బొట్టు నీరు రాలేదు. పైగా, 'కృష్ణా జలాలన్నీ తోడేస్తున్నారంటూ' అనవసర రాద్ధాంతం సృష్టించి, తెలంగాణ వాసుల్లో రాయలసీమ ప్రాంతంపై, ప్రజలపై తీవ్ర వ్యతిరేక భావాన్ని, విషబీజాలను నాటిన చరిత్రహీనుడు జగన్మోహన్ రెడ్డి. మరి అదే చంద్రబాబు నాయుడు 2014లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా, ఎవరితోనూ గొడవలు పడకుండా చాలా చాకచక్యంగా వ్యవహరించారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో సింహభాగం 512 టీఎంసీలను నవ్యాంధ్రకు సాధించి తెచ్చారు (తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారు). మల్యాల నుంచి హంద్రీ-నీవా ఎత్తిపోతల ఉంటే.. నీటిమట్టం 800 అడుగులకు పడిపోయినా నీళ్లు తోడే అద్భుతమైన సాంకేతికతతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి సీమ దాహం తీర్చిన ఘనత చంద్రబాబుది కాదా? ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ రాయలసీమకు సాగునీరు, తాగునీరు ఇవ్వాలని చంద్రబాబు తపనపడితే.. రాయలసీమ పేదరికాన్ని చూపించి వేల కోట్ల రూపాయలు దోచుకున్న చరిత్ర వైకాపాది కాదా అని కాలవ ప్రశ్నించారు.

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు విషయంలో ఎవరు ఎంత చిత్తశుద్ధితో పనిచేశారో లెక్కలే చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు హయాంలో 2014 - 2019 మధ్య రూ. 11,178 కోట్లు, 2024 - 2026 మధ్య కూటమి పాలనలో రూ. 8,322 కోట్లు మొత్తం కలిపి చంద్రబాబు వెచ్చించింది రూ. 19,500 కోట్లకు పైమాటే. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఖర్చు రూ. 2,239 కోట్లు, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఖర్చు కేవలం రూ. 792 కోట్లు. తండ్రీకొడుకులు ఇద్దరూ కలిపి పోలవరంపై పెట్టింది కేవలం రూ.3,021 కోట్లు మాత్రమే. దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్టును పరుగెత్తించిన చంద్రబాబు నాయుడు గొప్పా? లేక ఇద్దరూ కలిసి పదేళ్లలో కేవలం రూ. 3 వేల కోట్లు విదిల్చిన తండ్రీకొడుకులు గొప్పా? చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడి రాష్ట్రాన్ని బాగు చేస్తుంటే.. ఆయన చేసిన పనులను తామే చేశామంటూ అవాకులు చవాకులు పేలుతున్న జగన్మోహన్ రెడ్డి అండ్ కోనే అసలైన క్రెడిట్ చోరులు. వైకాపా అసత్యాలను, తప్పుడు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని కాలవ స్పష్టం చేశారు.

### చంద్రబాబుతోనే ఉజ్వల భవిష్యత్తు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి నిరంతరం శ్రమిస్తున్న విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కాలవ శ్రీనివాసులు కొనియాడారు. ఆయన కష్టపడే తత్వం, నిబద్ధత వల్లే ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తిరుగులేని ప్రజా నాయకుడిగా, జాతీయ స్థాయిలో అత్యంత ప్రభావవంతమైన నేతగా వెలుగొందుతున్నారని, అలాంటి మహానాయకుడు తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక, ఈర్ష్యతో, దుగ్ధతో వైఎస్సార్సీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరి హయాంలో ప్రాజెక్టులు శరవేగంగా పరుగెత్తాయి? ఎవరి పాలనలో పడకేశాయి? అనేది ప్రజలు స్పష్టంగా బేరీజు వేసుకుంటున్నారని, వైసీపీ చేస్తున్న క్రెడిట్ చౌర్యాన్ని ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. నాడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలవరం హెడ్ వర్క్స్ పనులు చేస్తున్న 'మధుకాన్' సంస్థను అర్ధాంతరంగా తప్పించి ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యానికి ఆద్యుడయ్యారు. ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి 'నవయుగ' సంస్థను తప్పించి, రివర్స్ టెండరింగ్ పేరుతో కొత్త కాంట్రాక్టర్‌ను నియమించడంలో ఏళ్ల తరబడి తీవ్ర జాప్యం చేసి ప్రాజెక్టును దశాబ్దాల వెనక్కి నెట్టారు. జరుగుతున్న పనులను ఆపేసి.. కేవలం రాజకీయ కక్షతో, ఫలానా వర్గం వాళ్లు పనులు చేయకూడదనే ఒక అహంకారంతో మీరు తీసుకున్న తుగ్లక్ నిర్ణయాల వల్లే పోలవరం పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందన్నది పచ్చి నిజం కాదా? వాస్తవాలు కళ్లముందు ఇంత స్పష్టంగా కనిపిస్తుంటే.. పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులను మీరు క్రెడిట్ చోరీ చేయాలనుకుంటే ప్రజలు నమ్ముతారా జగన్మోహన్ రెడ్డీ అని కాలవ నిలదీశారు.

### ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటేనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారు. ప్రజలకు వెంటనే ఫలితాలు అందించి, ఆయా ప్రాంతాల రూపురేఖలు మార్చాలనే నిర్దిష్టమైన భవిష్యత్ ప్రణాళికతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే రూ.3,800 కోట్లు ఖర్చు పెట్టి హంద్రీ-నీవా కాలువ తొలి దశ విస్తరణ పనులను పూర్తి చేశాం. రెండో దశను కూడా దాదాపు పూర్తి చేసి, చిట్టచివరి ప్రాంతమైన కుప్పం వరకు నీటిని తరలించి రికార్డు సృష్టించాం. పోలవరాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా చేపట్టి, యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టిస్తున్నాం. 30 ఏళ్ల ప్రకాశం జిల్లా వాసుల చిరకాల స్వప్నమైన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలను అందించిన ఘనత చంద్రబాబుదే. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు పెట్టే శాపనార్థాలను, చేసే ఏడుపులను ఎవరూ పట్టించుకోరు. వారి ఏడుపులు కేవలం రోదనలుగానే మిగిలిపోతాయి తప్ప ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపవు. రానున్న మూడేళ్ల కాలంలో ప్రాధాన్యత క్రమంలో మిగిలిన అన్ని ప్రాజెక్టులనూ శరవేగంగా పూర్తి చేసి రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు అంకితం చేస్తాం. చంద్రబాబు నాయుడు నాయకత్వానికి, కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, అండదండలు ఎల్లప్పుడూ మెండుగా ఉంటాయని విశ్వసిస్తున్నామని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# పల్లె చెరువులకు కొత్త కళ

- సాగు నీటి సంరక్షణ... పర్యావరణ పరిరక్షణ... ఆహ్లాదకర వాతావరణం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.50 కోట్లతో 105 చెరువుల ఆధునీకరణ
- ఇప్పటికే 26 చెరువులకు పునరుజ్జీవం
- భూగర్భ జలాల పెంపు.. సమగ్ర అభివృద్ధే ధ్యేయం
- ఆధునిక హంగులతో ఆహ్లాదకర కేంద్రాలుగా చెరువులు
- సెప్టెంబర్ నెలాఖరుకల్లా పనుల పూర్తికి పవన్ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రి చొరవకు 'ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. పవన్ కళ్యాణ్ దార్శనికత, అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి.

### 105 చెరువులు... రూ.50 కోట్ల పనులు

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీసత్యసాయి, చిత్తూరు, కర్నూలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివృద్ధిపూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వృద్ధికి తోడ్పడనున్నాయి.



### చెరువులకు కొత్త రూపు.. ప్రజలకు కొత్త సౌకర్యాలు

చెరువులఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటువంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంకల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని విజయమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం, తదితర చెరువులు పూర్తి స్థాయి అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

### సాగు నీటితోపాటు భూగర్భ జలాల పెంపు

ఈ పనుల ద్వారా చెరువులు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా బహుళ ప్రయోజన కేంద్రాలుగా రూపుదిద్దుకోనున్నాయి. చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడం వల్ల సాగునీటి వనరులు బలోపేతం కావడంతోపాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో రైతులకు సాగునీటి పరంగా ప్రయోజనం చేకూరడంతోపాటు గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలికంగా మెరుగైన ఫలితాలు అందనున్నాయి. పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం దోహదపడనుంది.

### నాణ్యతపై ప్రత్యేక దృష్టి

అభివృద్ధి పనుల వేగంతో పాటు వాటి నాణ్యతపై కూడా ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, ప్రతి పని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయో లేదో పరిశీలిస్తున్నారు. పనులను సెప్టెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యత రెండింటికీ సమానప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, రాష్ట్రంలో అమలుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ధన్యవాదాలు తెలియ జేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కి, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

సాగు నీరు, పర్యావరణం, గ్రామీణ మౌలిక సదుపాయాలు,ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ దార్శనికత ఈ చెరువుల ఆధునీకరణ కార్యక్రమంలో ప్రతిబింబిస్తోంది.



## వైద్య, ఆరోగ్యశాఖలో...

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ఊరట

- మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో కీలక ఉత్తర్వులు జారీ
- రేడియోగ్రాఫర్లు, నర్సులు, పీహెచ్‌సీ సిబ్బంది సమస్యలకు పరిష్కారం
- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు

అమరావతి (చైతన్యరథం): వైద్య, ఆరోగ్యశాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విజ్ఞప్తులపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు సమీక్షలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులు కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట నిచ్చేలా కీలక ఉత్తర్వులు జారీ చేశారు.

### రేడియోగ్రాఫర్లకు ప్రత్యేక సెలవులు

రేడియేషన్ ముప్పును ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ రేడియోగ్రాఫర్లు, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్లకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. బోధనాసుపత్రుల్లో ఎక్స్‌రే, రేడియాలజీ విభాగాల్లో విధులు నిర్వహించే అర్హులైన సిబ్బందికి ప్రతి 11 నెలల విధి పూర్తయిన తర్వాత 30 రోజుల తప్పనిసరి ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ సెలవును సాధారణ లీవ్ ఖాతా నుంచి మినహాయించరాదని స్పష్టం చేసింది.

### సిబ్బంది సర్దుబాటుపై

పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరత, విధుల సర్దుబాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఆదేశించింది. పగటి సమయంలో ఎంఎన్‌ఓలు, ఎఫ్‌ఎన్‌ఓల సేవలను, రాత్రి సమయంలో అవసరానికి అనుగుణంగా ఎస్ఏడబ్ల్యూల సేవలను వినియోగించాలని సూచించింది. ముఖ్యంగా రాత్రి విధులు నిర్వహించే సిబ్బందికి సహాయకంగా వీరి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొంది.



### నర్సులపై పని భారం తగ్గిస్తూ..

నర్సులపై ఉన్న 12 గంటల నిరంతర విధి భారం తగ్గించేలా కూడా చర్యలు తీసుకున్నారు. పీహెచ్‌సీలో ముగ్గురు నర్సులు పనిచేస్తున్న సందర్భంలో ఒకరు సెలవులో ఉన్నా, మిగిలిన సిబ్బందితో రొటేషన్ పద్ధతిలో విధులు సర్దుబాటు చేయాలని ఆదేశించారు. పగటి సమయంలో ఒక నర్సుపై 12 గంటల నిరంతర విధి భారం పడకుండా చూడాలని స్పష్టం చేశారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ఏఎన్ఎం సేవలను సమర్థంగా వినియోగించుకుని విధులు సర్దుబాటు చేయాలని సూచించారు.

### పీహెచ్‌సీల్లో విద్యార్థులకు శిక్షణ

డీఎంఎల్‌టీ, బీఎస్సీ (ఎంఎల్‌టీ) విద్యార్థులకు కూడా పీహెచ్‌సీల్లో క్లినికల్ శిక్షణకు అవకాశం కల్పించారు. 6 లేదా 12 నెలల క్లినికల్ శిక్షణలో భాగంగా నెలరోజుల పాటు పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో శిక్షణ పొందేలా మార్గదర్శకాలు జారీ చేశారు. విద్యార్థులకు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు శిక్షణ కేంద్రాలను కేటాయించనున్నారు.

### ప్రోత్సాహకాలు

శస్త్రచికిత్సలు, ప్రొసీజర్లకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా అందే ప్రోత్సాహకాల్లో డాక్టర్లతో పాటు వాటిలో పాల్గొనే కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బందికీ వారి క్యాడర్‌కు అనుగుణంగా నిర్ణయించిన వాటా ఇవ్వాలని ఆదేశించారు. స్టాఫ్ నర్సులు, ఓటీ టెక్నీషియన్లు, అనస్థీషియా టెక్నీషియన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర సంబంధిత సిబ్బందిని కూడా అర్హత మేరకు చేర్చాలని స్పష్టం చేశారు. ప్రతి నెల శస్త్రచికిత్సలు, పాల్గొన్న సిబ్బంది, వారికి అందే ప్రోత్సాహక మొత్తాల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఉత్తర్వుల్లో కమిషనర్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కేరాఫ్ 'స్వర్ణ కుప్పం'

## ప్రతి కుటుంబానికీ అభివృద్ధి... ప్రతి పౌరుడికీ అవకాశం - ఆర్థిక ప్రగతి కేంద్రంగా చంద్రబాబు నియోజకవర్గం







ఒక నియోజకవర్గం అభివృద్ధి చెందడం అంటే కేవలం రహదారులు వేయడం కాదు. ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. రైతు భరోసాగా ఉండాలి. యువతకు ఉద్యోగం రావాలి. మహిళకు ఆర్థిక స్వావలంబన కలగాలి. వృద్ధుడికి పింఛన్ సకాలంలో అందాలి. విద్యార్థికి నాణ్యమైన విద్య, పేద కుటుంబానికి గూడు, అనారోగ్యంతో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందాలి. గ్రామానికి రోడ్డు, పట్టణానికి ఆధునిక మౌలిక వసతులు రావాలి. ఈ సమగ్ర దృక్పథమే కుప్పం అభివృద్ధి ప్రయాణానికి పునాది. రెండేళ్ల క్రితం ప్రజల ముందున్న లక్ష్యం ఒక్కటే... కుప్పంను కేవలం ఒక నియోజకవర్గంగా కాకుండా, అభివృద్ధికి ఒక నమూనాగా, సంక్షేమానికి ఒక చిరునామాగా, ఆర్థిక ప్రగతికి ఒక కేంద్రంగా తీర్చిదిద్దడం. ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రారంభమైన అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు స్పష్టమైన ఫలితాలను చూపిస్తోంది. సంకల్పం నుంచి సాకారం దిశగా కుప్పం అడుగులు వేస్తోంది. ఇది కేవలం రెండేళ్లలో జరిగిన మార్పు కాదు. దశాబ్దాల విజన్‌కు, నిరంతర కృషికి, ప్రజలపై ఉన్న నమ్మకానికి కనిపిస్తున్న ఫలితం.

### కుప్పం అంటే ఒక విజన్... ఒక మోడల్

చంద్రబాబునాయుడుకి కుప్పంతో ఉన్న అనుబంధం రాజకీయ సంబంధానికి పరిమితం కాదు. కుప్పం అభివృద్ధి అంటే ఆయన దృష్టిలో గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఒక నమూనా. అందుకే వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, విద్య నుంచి వైద్యం వరకు, సంక్షేమం నుంచి ఉపాధి వరకు, రహదారుల నుంచి పారిశుధ్యం వరకు ప్రతి రంగాన్నీ ఒకే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగం చేశారు. 'ప్రతి కుటుంబానికి అభివృద్ధి... ప్రతి పౌరుడికి అవకాశం' అనే ఆలోచన కుప్పం అభివృద్ధి మంత్రంగా మారింది. రెండేళ్లలో కుప్పం ఆర్థిక వ్యవస్థలోనూ గణనీయమైన మార్పు కనిపిస్తోంది. తలసరి ఆదాయం రూ.1.59 లక్షల నుంచి రూ.2.14 లక్షలకు చేరింది. అంటే సుమారు 35 శాతం పెరుగుదల. ఇది కేవలం ఒక గణాంకం కాదు. కుప్పం కుటుంబాల ఆర్థిక స్థితిలో వస్తున్న మార్పుకు ఇది ఒక సూచిక.

### సంక్షేమం... గణాంకాలకు మించిన భరోసా

అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడం కూడా అంతే ముఖ్యం. అందుకే కుప్పంలో సంక్షేమం ఒక పథకం కాదు– ప్రతి కుటుంబానికీ చేరే భరోసాగా మారింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా 39,846 మంది లబ్ధిదారులకు రూ.422.66 కోట్ల ఆర్థిక సహాయం అందింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. రైతన్నను మరిచిపోకుండా అన్నదాత సుఖీభవ ద్వారా 36,473 మంది రైతులకు రూ.67.01 కోట్ల సహాయం అందింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 'తల్లికి వందనం' ద్వారా 32,973 మంది లబ్ధిదారులకు రూ.42.10 కోట్ల ప్రయోజనం అందింది. ప్రతి అర్హ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందించే దిశగా దీపం పథకం అమలైంది. మహిళల ప్రయాణ స్వేచ్ఛకు స్త్రీ శక్తి పథకం తోడైంది. ఇప్పటివరకు 37.33 లక్షల ఉచిత ప్రయాణాలు కల్పించబడ్డాయి. అదే సమయంలో దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తూ సమాజంలోని ప్రతి వర్గాన్ని అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామ్యం చేశారు. పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించేందుకు నాలుగు మండలాల్లో నాలుగు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు.

### రైతు బాగుంటేనే కుప్పం బాగుంటుంది

కుప్పం అభివృద్ధిలో వ్యవసాయానికి ప్రత్యేక స్థానం ఉంది. హంద్రీ–నీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు 1.50 టీఎంసీల నీటిని కేటాయించడం, 110 చెరువులను నింపడం, 47.83 కిలోమీటర్ల కాలువ లైనింగ్ పనులు పూర్తి చేయడం వంటి చర్యలు కుప్పం భవిష్యత్తుకు కీలకమైన మలుపులు. కుప్పం అభివృద్ధిలో జలవనరులకూ అత్యంత ప్రాధాన్యమిచ్చారు. ఇక్కడ పారిశ్రామికాభివృద్ధికి కొత్త తలుపులు తెరుచుకున్నాయి. ఏళ్లుగా పెట్టుబడుల కోసం ఎదురుచూసిన ప్రాంతంలో ఇప్పుడు 30 నూతన పరిశ్రమలు రూ.9,321.57 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాయి. వాటి ద్వారా 39,535 ప్రత్యక్ష, 47,539 పరోక్ష... మొత్తం 87,074 ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. Mother Dairy నుంచి ABIS వరకు, Adidas నుంచి Hindalco వరకు వివిధ రంగాల్లో పెట్టుబడులు కుప్పం పారిశ్రామిక సామర్థ్యంపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ABIS ప్రోటీన్ పరిశ్రమ ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. మరికొన్ని పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. మరికొన్నింటికి శంకుస్థాపనలు పూర్తయ్యాయి.

పెట్టుబడి వస్తే ఉద్యోగం వస్తుంది. ఉద్యోగం వస్తే కుటుంబ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఈ ఆర్థిక చక్రాన్ని కుప్పంలో వేగవంతం చేయడమే లక్ష్యం.

### "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త"

కుప్పం అభివృద్ధి ప్రయాణంలో మరో ప్రత్యేక ఆలోచన... ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త. ప్రతి కుటుంబం ఉద్యోగం కోసం ఎదురు చూసే కుటుంబంగా కాకుండా, ఒక చిన్న వ్యాపారానికి యజమానిగా మారాలి. మహిళలకు అవకాశాలు కల్పిస్తూ Frontier Markets, EasyMart వంటి కార్యక్రమాల ద్వారా వందలాది మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెట్, ఆర్డర్లు, ఆదాయ అవకాశాలు కల్పించారు.

### యువత చేతిలో నైపుణ్యం... భవిష్యత్తు చేతిలో ఉద్యోగం

కుప్పం యువతకు ఉద్యోగం కావాలి. కానీ నేటి ప్రపంచంలో ఉద్యోగం కోసం కేవలం విద్య సరిపోదు. నైపుణ్యం కూడా అవసరం. అందుకే 1M1B, Hindalco, IBM, QuantumWise, PMKV వంటి భాగస్వామ్యాలతో 3,187 మంది విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించారు. పరిశ్రమలు రావడం ఒకవైపు... ఆ పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాలు పెంచడం మరోవైపు. ఇదే భవిష్యత్ కుప్పం నిర్మాణం.

### విమానాశ్రయం నుంచి కొత్త అవకాశాలు

కుప్పం భవిష్యత్ ఆర్థిక ప్రగతికి కీలకంగా నిలిచే మరో మెగా ప్రాజెక్టు–కుప్పం విమానాశ్రయం. భూసేకరణలో 60.5 శాతం పురోగతి సాధించగా రైతులకు పరిహారంగా రూ.90 కోట్లు విడుదల చేసి పంపిణీ చేశారు. కుప్పం భవిష్యత్తును ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా మార్చే మౌలిక వసతుల్లో ఇది ఒక కీలక అడుగు.

### విద్యకు కొత్త రెక్కలు

ఒక ప్రాంత అభివృద్ధిని కొలవాలంటే అక్కడి పాఠశాలలను చూడాలి. కుప్పంలో తొలి కేంద్ర ప్రభుత్వ పాఠశాలగా కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కాగా ప్రస్తుతం 317 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం వారి భవిష్యత్తును మార్చే పెట్టుబడి. ఎందుకంటే... ఈరోజు తరగతి గదిలో కూర్చున్న విద్యార్థే రేపటి కుప్పం నిర్మాణకర్త.

### వైద్యం... ప్రజల ఇంటి దగ్గరకే

ప్రజల ఆరోగ్యం కోసం కుప్పంలో వైద్య రంగంలోనూ సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టారు. ŸUareNGrow కార్యక్రమం ద్వారా 18,218 మంది చిన్నారులకు అభివృద్ధి పరీక్షలు నిర్వహించారు. అభివృద్ధి ఆలస్యాలను గుర్తించి చికిత్స అందించడం ద్వారా అనేకకుటుంబాలకు ఆశను అందించారు. టాటా సంజీవని కార్యక్రమంలో 3,46,168 మంది పౌరులు నమోదు కాగా లక్షలాది మందికి ఆరోగ్య సేవలతో అనుసంధానం ఏర్పడింది. కుప్పం ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక ŸUT Scan సదుపాయం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు వేగవంతమైన నిర్ధారణ సేవలు లభిస్తున్నాయి.

### ప్రతి ఇంటికీ గూడు... ప్రతి కుటుంబానికీ గౌరవం

అభివృద్ధి అంటే పెద్ద ప్రాజెక్టులు మాత్రమే కాదు. ఒక పేద కుటుంబానికి సొంత ఇల్లు కూడా అంతే పెద్ద అభివృద్ధి. కుప్పంలో 5,179 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి రూ.102.40 కోట్లతో అర్హులైన కుటుంబాలకు గృహాలు అందించారు.

మౌలిక వసతుల విప్లవం: 369.18 కిలోమీటర్ల సీసీ, బీటీ రహదారులు... 11.8 కిలోమీటర్ల గ్రామీణ డ్రైనేజీలు... 14,102 వీధి దీపాలు... 50 హైమాస్ట్ లైట్లు... ఇవి కేవలం నిర్మాణ గణాంకాలు కాదు. ప్రతి గ్రామానికి చేరుతున్న అభివృద్ధి గుర్తులు. రూ.117.75 కోట్లతో ఆధునిక మోడల్ బస్ స్టేషన్, డిపో నిర్మాణానికి శ్రీకారం కూడా కుప్పం పట్టణ రూపురేఖలను మార్చే మరో అడుగు. ఎల్పీజీ శ్మశానవాటిక, కాగా అతిథి గృహం, స్వర్ణ కుప్పం ప్రవేశద్వారం, మినీ ఫుడ్‌కోర్ట్ వంటి ప్రాజెక్టులు కుప్పం పట్టణానికి కొత్త రూపాన్ని తీసుకొస్తున్నాయి.

### స్వర్ణ కుప్పం... స్వచ్ఛ కుప్పం

అభివృద్ధి అంటే పరిశుభ్రత కూడా. కుప్పంలో 93 శాతం గ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా మారాయి. పట్టణాల్లో 100 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 95 శాతం ఇంటింటి చెత్త సేకరణ అమలు జరుగుతోంది. 143 ఎలక్ట్రిక్ ఆటోలు, 3 ŸUNG కాంపోస్టర్లతో ఆధునిక వ్యర్థాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. అంతేకాదు 5,555 ఈ-సైకిళ్ల పంపిణీతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం కుప్పం పేరును జాతీయ స్థాయిలో నిలిపింది. ఇది పరిశుభ్రమైన కుప్పం మాత్రమే కాదు. ఆధునిక, పర్యావరణహిత కుప్పం.

### ప్రజా సమస్యకు తక్షణ స్పందన

ప్రభుత్వం ఎంత పెద్ద ప్రాజెక్టులు చేపట్టినా, ప్రజల చిన్న సమస్య పరిష్కారం కాకపోతే పాలనపై నమ్మకం తగ్గుతుంది. అందుకే జన నాయకుడు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ వ్యవస్థ ద్వారా 18,378 ఫిర్యాదులు నమోదు చేసి 9,435 సమస్యలను పరిష్కరించారు.

### పేదరిక నిర్మూలనకు పీ4 మార్గం

కుప్పం అభివృద్ధిలో అత్యంత ప్రత్యేకమైన అధ్యాయాల్లో పీ4 కార్యక్రమం ఒకటి. 8,904 బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవడం ద్వారా 100 శాతం లక్ష్యాన్ని సాధించారు. 761 కుటుంబాలకు రూ.5.29 కోట్ల ప్రత్యక్ష జీవనోపాధి సహాయం అందించారు. MEIL, TVS Motors, Adani Foundation వంటి సంస్థల భాగస్వామ్యంతో పేద కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

### సూర్యశక్తితో స్వయంసమృద్ధి

పునరుత్పాదక ఇంధన రంగంలోనూ కుప్పం ముందడుగు వేస్తోంది. 7,489 ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు 100 శాతం రూఫ్ టాప్ సోలార్ సదుపాయం కల్పించడం, సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణహిత అభివృద్ధికి బాటలు వేశారు.





శశికుమార్
తెలుగుదేశం సైనికుడు

జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం



# శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం

## విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్

విశాఖపట్నం (చైతన్యరథం): సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ నిర్వాహకులు సాంబాదాస్, మాతాజీలు శ్రీభరత్‌కు శ్రీకృష్ణుని దర్శనం చేయించారు. అనంతరం ఇస్కాన్‌లో వాలంటీర్లుగా సేవలందిస్తున్న వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో ఎంపీ శ్రీభరత్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యక్తిత్వ నిర్మాణం, కర్తవ్య దీక్ష, ధర్మంపట్ల నిబద్ధత, సేవభా, నాయకత్వ లక్షణాలు, ఒత్తిళ్లను అధిగమించడం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడం తదితర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శ్రీకృష్ణుని బోధనలను ప్రస్తావిస్తూ శ్రీభరత్ సమాధానాలు ఇచ్చారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టకూడదని, అదే శ్రీకృష్ణుడు మనకు నేర్పిన పాఠమని శ్రీభరత్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సవాళ్లకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. కష్టాలు, సమస్యలు జీవితంలో సహజమని, వాటి నుంచి పారిపోవడం కాకుండా వాటిని చాకచక్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని చెప్పారు. నిసవాళ్లు తగ్గిపోవు.. వాటిని అధిగమించే శక్తిని మనం సంపాదించుకోవాలి" అని శ్రీభరత్ అన్నారు. భయాన్ని విడిచిపెట్టి ధైర్యంగా ముందడుగు వేయాలని, ప్రతికూల పరిస్థితుల్లోనూ లక్ష్యంపై దృష్టి నిలుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం, అవసరమైన సమయంలో నిర్ణయాలు తీసుకోవడం వంటి లక్షణాలను యువత అలవర్చుకోవాలని సూచించారు. వ్యక్తిత్వ నిర్మాణంలో క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ, ధర్మబద్ధత కీలకమని పేర్కొన్న శ్రీభరత్.. యువత తమ విద్య, వృత్తి జీవితంతో పాటు సమాజం పట్ల కూడా బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. శ్రీకృష్ణుడు బోధించిన కర్మయోగ స్ఫూర్తితో ఫలితాలపై అతిగా ఆందోళన చెందకుండా తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని విద్యార్థులకు సూచించారు. సమస్యలను చూసి భయపడకుండా.. వాటిని పరిష్కరించే దిశగా ఆలోచించే శక్తిని నేటి యువత అలవర్చుకోవాలని శ్రీభరత్ పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఇటువంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# కష్టకాలంలో కార్యకర్తలకు టీడీపీ అండ

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు వెల్లడి



విశాఖపట్టణం (చైతన్యరథం):"2 ఏళ్ల నమ్మకం... అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డు పరిధిలోని జనతా కాలనీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వ ప్రగతి నివేదికను అందజేశారు.

### ప్రమాద బీమా చెక్కు అందజేత

ఇటీవల అకాల మరణం చెందిన పార్టీ కార్యకర్త స్వర్గీయ జ్యోతి సూరిశెట్టి గారి కుటుంబాన్ని ఎమ్మెల్యే గణబాబు పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనమలూరులో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరు గ్రామంలోని శ్రీకృష్ణుడి ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్ పాల్గొని,శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే టీడీపీ ధ్యేయం

## ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

ఎస్ కోట (చైతన్యరథం): వేపాడ మండలం, నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బండారు దేముడు నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించగా, వారి కుటుంబాన్ని స్వయంగా కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 5,00,000 ఆర్థిక సహాయ నగదును బాధిత కుటుంబ సభ్యులకు తన చేతుల మీదుగా అందజేసి వారికి పార్టీ తరఫున కొండంత అండగా ఉంటామని భరోసా ఇచ్చామన్నారు. కేవలం రూ. 100తో తీసుకునే పార్టీ సభ్యత్వం అనుకోని ఆపద వేళ కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల బలమైన ఆర్థిక భరోసానిస్తుందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తను, వారి కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు.



# తిమిడిలో ఘనంగా ఇంటింటికీ టీడీపీ



ఎస్.కోట మండలం, తిమిడిలో పీఏ;సీఎస్ చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. గత రెండేళ్ల కూటమి పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు చూపుతున్న ఆదరణ, నమ్మకం మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఎస్.కోట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సేవ చేస్తామని మాటిచ్చారు.



కొత్తవలస మండలం, అప్పన్నపాలెం గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చిన్నారుల శ్రీకృష్ణుడి వేషధారణలు, భక్తుల కోలాటాలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపాయి. సమస్త మానవాళికి ధర్మ మార్గాన్ని ప్రబోధించిన ఆ శ్రీకృష్ణ పరమాత్ముని దివ్య ఆశీస్సులు మన నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే లలిత కుమారి ప్రార్థించారు.

# కేంద్ర కీలక కమిటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం

## రాజ్యసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఎంపీ సానా సతీష్ బాబు నియామకం

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు రాజ్యసభలోని ప్రతిష్టాత్మకమైన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా రాజ్యసభ చైర్మన్ నామినేట్ చేశారు. ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ పలు స్టాండింగ్ కమిటీలకు సభ్యులను నామినేట్ చేశారు. రాజ్యసభ కమిటీల పునర్వ్యవస్థీకరణలో భాగంగా స్టాండింగ్ కమిటీల సభ్యుల నియామయం చేపట్టారు. రాజ్యసభలో సభా కార్యక్రమాల నిర్వహణ, చర్చకు వచ్చే అంశాల ప్రాధాన్యత, సభా సమయాన్ని కేటాయించడం వంటి కీలక పార్లమెంటరీ వ్యవహారాల్లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇలాంటి కీలక కమిటీలో సభ్యుడిగా సానా సతీష్ బాబుకు అవకాశం లభించడం ఆంధ్రప్రదేశ్‌కు లభించిన ముఖ్యమైన ప్రాతినిధ్యంగా భావిస్తున్నారు. రాజ్యసభలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలకు మరింత ప్రాధాన్యత తీసుకురావడానికి ఈ బాధ్యత దోహదపడుతుందని ఆయన అనుచరులు, టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన ఎంపీ సానా సతీష్ బాబు కి సహచర



ఎంపీలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# ఖాళీ అవుతున్న వైసీపీ.. కిటకిటలాడుతున్న కూటమి!

## వెలుగొండ నీటి విడుదలతో మారుతున్న ముఖచిత్రం



మార్కాపురం (చైతన్యరథం): కరువు ప్రాంత వాసులు ఎన్నో ఏళ్ల నుంచి వేచి చూస్తున్న వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల చేయడంతో పార్టీలకతీతంగా, కులాలకతీతంగా, గ్రామాలకతీతంగా ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల గురించి చర్చించుకుంటున్నారు. ఎక్కడ చూసినా ప్రజల్లో ఆనందభరిత వాతావరణంలో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు చేసిన కృషిని చర్చించుకుంటున్నారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల తో ఆకర్షితులై మార్కాపురం నియోజకవర్గంలో కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట గ్రామంలో ఎస్సీ పాలానికి చెందిన 30 కుటుంబాలు మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శేషం బక్కయ్య, శేషం రోశయ్య, శేషం చిన్నయ్య గారు శేషం జకరయ్య శేషం గురవయ్య, శేషం యేసయ్య, శేషం ఇర్మియ, శేషం రాంబాబు, శేషం కొండయ్య, శేషం ఏబేలు, కొమ్ముల లక్ష్మయ్య, శేషం యేసయ్య, ఉప్పలపాటి పెద్ద వజ్రయ్య, ఉప్పలపాటి జన వజ్రయ్య, ఉప్పలపాటి ఇజ్రాయిల్, కొమ్ముల అనోకు, ఉప్పలపాటి ఏసురత్నం, ఉప్పలపాటి ఏసేబు, ఉప్పలపాటి మరియదాసు, శేషం లక్ష్మయ్య తదితరులు తమ కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఈ ప్రాంతంలో ఇక వలసలకు తావు ఉండదని పండ్ల తోటలతో ఈ ప్రాంతం కలకలలాడుతుందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి చేసిన కృషిని గుర్తించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధించామని, వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుందని, హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంత రైతులు ఎంతో లబ్ధి పొందుతారని, అన్నారు. తాగునీటి కోసం ఇంటింటికి పైప్ లైన్ సాధించామని త్వరలోనే దాన్ని పూర్తి చేసి నియోజకవర్గంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యుడు వారికి ప్రజలు పూల వర్షం, తీన్మార్ లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, నాగరాజు కుంట గ్రామస్తులు పాల్గొన్నారు.



# అడిగిందే తడవుగా ఫీజు రీయింబర్స్‌మెంటు నిధుల విడుదల

## ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే గజపతిరాజు కృతజ్ఞతలు

విజయనగరం (చైతన్యరథం): కోరుకొండ సైనిక్ స్కూల్ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు 2024-25 2025 26లకు సంబంధించి పెండింగ్ ఉన్నందున విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఇటీవల తీసుకువెళ్లడం జరిగింది. ఈ సమస్య ప్రాధాన్యతను గుర్తించి ఫీజు రీయంబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా రెండు సంవత్సరాల నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఇంటికీ 24 గంటలూ తాగునీరు

గురజాల (చైతన్యరథం): నగర పంచాయతీ పరిధిలోని ప్రజల తాగునీటి అవసరాలను శాశ్వతంగా తీర్చేందుకు రూ. 18.62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన 'అమృత్ 2.0' తాగునీటి ప్రాజెక్టు పనులకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.గురజాల నగర పంచాయతీలో సుమారు 32,000 మంది దాహార్తిని తీర్చేలా ఈ అమృత్ 2.0 పథకానికి శంకుస్థాపన చేసినట్లు ఎంపీ తెలిపారు. ప్రతి ఇంటా స్విచ్ వేస్తే విద్యుత్ ఎలా వస్తుందో, ప్రతి ఇంటికీ ట్యాప్ తిప్పగానే అలా 24/7 స్వచ్ఛమైన మంచి నీరు వచ్చేలా 'ఇంటింటికీ కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. గురజాల ఒక్కటే కాకుండా పార్లమెంట్ పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి అవసరాల కోసం రూ. 800 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన ప్రధాన విజ్ఞప్తులైన తాగునీరు, సాగునీరు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

## పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెల్లడి

పెదకూరపాడు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అచ్చంపేట మండలంలో రూ. 2.65 కోట్ల వ్యయంతో వేల్పూరు, తాడువాయి గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో పాటు చింతపల్లి పీహెచ్‌సీ కోసం నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.నూతనంగా నిర్మించిన భవనాల ద్వారా ఆయా గ్రామాలు, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అన్ని స్థానాల్లో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కూటమిని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



# బందరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణాష్టమి అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది సమాజానికిచ్చే ఒక గొప్ప సందేశమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. బందరుకోట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవులకు నైవేద్యం సమర్పించారు. ఆలయానికి వచ్చేసిన భక్తులతో కోలాటం, కర్రసాము నిర్వహించారు. ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. గొడుగుపేటలో శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ఉన్న పిల్లల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక పోటీలు, నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్నారు. బాల గోపాలునితో సరదాగా గడిపారు. బృందావన్ థియేటర్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. సర్కిల్ పేట సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆర్.గొల్లపాలెం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.

అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనం వడ్డించారు. సర్కిల్ పేటలోని మంత్రిగారి గోశాలలో గోవులకు పలహారం అందించారు. నిజాంపేట బొమ్మలమెడ ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. వేణుగానంతో జగమంతామురిపించిన బాల గోపాలుని కృపతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సైభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. లోకంలో అధర్మం పెరిగిపోయినప్పుడు, ధర్మాన్ని రక్షించడానికి మరియు దుష్టులను శిక్షించడానికి భగవంతుడు అవతరిస్తాడనే భరోసా ఈ కృష్ణాష్టమి వేడుకలు. సమస్త మానవాళికి ధర్మ మార్గాన్ని, కర్మ సిద్ధాంతాన్ని భగవద్గీత రూపంలో అందించిన జగద్గురువు, శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమే శ్రీకృష్ణ జన్మాష్టమి. అలాంటి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ అన్న స్వామివారి సూక్తి ప్రకారం, సమాజంలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ జన్మాష్టమిని జరుపుకుంటున్నాం. ఇలాంటి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని, ఆ గోపాలకృష్ణుని కృపాకటాక్షాలు పొందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర వేడుకున్నట్లు తెలిపారు.

# గన్నవరంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

## పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం (చైతన్యరథం): మంచిని కాపాడేందుకు, చెడును అంతం చేసేందుకు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడు గ్రామంలో యాదవ్ యూత్, రామవరప్పాడు గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వివిధ రకాల పుష్పాలతో శ్రీకృష్ణుని విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మహావిష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణావతారం ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిందన్నారు. అధర్మం పెరిగిన ప్రతిసారీ దైవం అవతరించి ధర్మాన్ని స్థాపిస్తుందనే సందేశాన్ని శ్రీకృష్ణుని జీవితం ప్రపంచానికి చాటిందని చెప్పారు. ప్రపంచానికి భగవద్గీతను బోధించి కర్తవ్యాన్ని, ప్రేమ తత్వాన్ని, ధర్మ మార్గాన్ని చూపిన మహనీయుడు శ్రీకృష్ణుడని కొనియాడారు. ఎక్కడ శ్రీకృష్ణుని నామస్మరణ ఉంటుందో అక్కడ ఆనందం, శాంతి, సౌభాగ్యం నెలకొంటాయని, పిల్లల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం కళకళలాడుతుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

## విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 27, 29, 31, 57, 59, 60 డివిజన్లలోని శ్రీకృష్ణ దేవాలయాల్లో శుక్రవారం నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణ పరమాత్ముని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ నిర్వాహకులు, భక్తులు బొండా ఉమాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ: ముందుగా నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తులు భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొంటున్నారని, భారతదేశంలో ప్రతి ఇంటా శ్రీకృష్ణ పరమాత్మునికి పూజలు, భజనలు నిర్వహిస్తూ ఈ పవిత్ర పర్వదినాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీత ద్వారా అందించిన సందేశాలు, బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని బొండా ఉమా అన్నారు. ధర్మాన్ని ఆచరించడం, సత్యం, న్యాయం, మంచితనం వైపు నడవడం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం వంటి విలువలను భగవద్గీత మనకు బోధిస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి బోధనలను మన జీవితాల్లో ఆచరిస్తూ మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని బొండా ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు, ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.



# త్వరలో అర్హులందరికీ పింఛన్లు

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించనున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. శుక్రవారం స్థానిక తూర్పు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రతి అర్జీకి జవాబుదారీగా ఉంటామని తెలిపారు. ఎక్కువగా పింఛన్లు, ఇంటి స్థలాలు, శానిటేషన్, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు వచ్చాయని, సంబంధిత అధికారులకు అర్జీలను పంపించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పింఛన్ల కోసం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే అర్హులైన వారిని గుర్తించామని, ప్రతి ఒక్కరూ సచివాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తామని చెప్పారు. కూటమి నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వాలని, కలిసికట్టుగా అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి బలం చేకూర్చడం ద్వారా గుంటూరు నగరంలో మరింత అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అన్ని రంగాల్లో ప్రగతి సాధించామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి సుమారు రూ.350 కోట్లు వెచ్చించామన్నారు. మురుగు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లను సైతం సీసీలుగా తీర్చిదిద్దుతున్నామని, గత వైసీపీలో గుంతల రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కేవలం రోడ్లనే కాకుండా పార్కులు, క్రీడా ప్రాంగణాలు, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్

కృష్ణుడి జీవితం ప్రతి మానవుడికి మార్గదర్శకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక పాత గుంటూరులోని యాదవబజార్, మణి హోటల్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా నవ్వుతూ ఎదుర్కొనే ధైర్యం కృష్ణుడి బాల్యం నేర్పుతుందని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి బోధించిన భగవద్గీత సమాజానికి సన్మార్గం చూపించిందని చెప్పారు.

చైతన్యరథం

# ఇంట్లో విస్కీ తాగుడు... బయట విప్లవవీరుడు

## భూమన కరుణపై విరుచుకుపడిన ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు అట్లూరి నారాయణ రావు



తిరుపతి (చైతన్యరథం): టీటీడీ పవిత్రతను దెబ్బతీసిన వైసీపీ పాలనలోని అవినీతి వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని, లోకనాథం అరెస్టు అందుకు నిదర్శనమని ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు అట్లూరి నారాయణ రావు అన్నారు. టీటీడీలో జరిగిన అవినీతి, అక్రమాలకు బాధ్యులైన వారిని ఎవరినీ ఉపేక్షించకూడదని, కులం పేరుతో నిందితులను కాపాడే ప్రయత్నాలను భక్తులు సహించరని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు అట్లూరు నారాయణ రావు వైసీపీ పాలనలో టీటీడీలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. టీటీడీలో పెద్ద అవినీతి తిమింగలాన్ని కూటమి ప్రభుత్వం ఇవాళ పట్టుకుందని, లోకనాథం అరెస్టు అవినీతి వ్యవస్థలో మొదటి వికెట్ మాత్రమేనని ఆయన అన్నారు. వైసీపీ హయాంలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన ఘనత ఆ పార్టీ నాయకత్వానిదేనన్నారు. ముఖ్యంగా టీటీడీ వ్యవహారాల్లో భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. "భూమన అవినీతి వల్లే ఇవాళ లోకనాథం జైలు పాలయ్యారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని కులం కార్డుతో కాపాడాలని భూమన ప్రయత్నించడం సిగ్గుచేటు. బీసీలపై నిజంగా అంత ప్రేమ ఉంటే మున్సిపల్ ఎన్నికల్లో తన కొడుకును తప్పించి బీసీలకు సీటు ఇచ్చే దమ్ము భూమనకు ఉందా?" అని నారాయణ రావు ప్రశ్నించారు. బీసీలపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే టీటీడీ చైర్మన్‌గా బీసీ వ్యక్తిని ఎందుకు నియమించలేదని ఆయన నిలదీశారు. బీసీలను మంత్రులుగా చూపిస్తూ, రెడ్లను సామంత రాజులుగా వ్యవహరింపజేసిన చరిత్ర వైసీపీదేనని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సుమారు 74 మంది బీసీలు హత్యలకు గురయ్యారని, బీసీలపై వేలాది కేసులు పెట్టి వేధించిన సమయంలో భూమన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. టీటీడీ పవిత్రతను దెబ్బతీసేలా వైసీపీ హయాంలో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయని నారాయణ రావు ఆరోపించారు. కల్తీ నెయ్యి వివాదం, హుండీ దొంగతనం వంటి ఘటనలు భూమన హయాంలోనే వెలుగులోకి వచ్చాయని అన్నారు. నెయ్యిలో ఎసిటిక్ యాసిడ్, మోనో గ్లిజరిన్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాల వ్యవహారంపై భక్తుల ఆరోగ్యంతో ఆటలాడింది ఎవరో భూమన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర స్వామి గురించి రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీయడం మానుకోవాలని ఆయన భూమనకు సూచించారు. భూమన కరుణాకర్ రెడ్డిని నమ్ముకుని పనిచేసిన ఎందరో అధికారులు వివాదాల్లో చిక్కుకున్నారని, టీటీడీలో జరిగిన ప్రతి అక్రమంపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిందేనని స్పష్టం చేశారు. చివరగా "ఇంట్లో విస్కీ తాగి, బయట విప్లవ వీరుడిగా చెప్పుకునే చరిత్ర భూమన కరుణాకర్ రెడ్డిదని అన్నారు. టీటీడీ వంటి పవిత్ర సంస్థలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాలన్నారు. లోకనాథం అరెస్టుతో విచారణ ఆగకూడదు.. అవినీతి వెనుక ఉన్న అసలు వ్యక్తుల వరకు దర్యాప్తు వెళ్లాలి" అని డిమాండ్ చేశారు.




# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

## చెక్కులను పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దర్శి నియోజకవర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ: 22,57, 771 విలువైన సీఎం సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను శుక్రవారం దర్శి టీడీపీ కార్యాలయంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అవసరమైన ప్రతి అర్హత గల కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి, తాళ్లూరు, కురిచేడు మండలాల పార్టీ అధ్యక్షులు మారెల్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, పిడతలు నేమిలయ్య, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షుడు చిన్నా నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వెలుగొండ నీటి విడుదలతో దిక్కు తోచని వైసీపీ మూర్ఖులు

## మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి




మార్కాపురం (చైతన్యరథం): శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత ప్రజలు పండుగ చేసుకుంటున్నారన్నారు. కానీ వైసీపీ నాయకులు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని చివరకు తెలంగాణ నాయకులతో కుమ్మక్కై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విరుచుకుపడ్డారు. గతంలో రాయలసీమకు నీటి విడుదల చేసినప్పుడు తాము ఎంతో సంతోషమని కారణం ఆ ప్రాంతం కూడా వెనుకబడి ఉండటమేనని కానీ దేశంలో అత్యంత వెనుకబడిన మార్కాపురం జిల్లా తాగునీటి కొరకు ముందు చూపుతో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నేటి విడుదల చేస్తున్నారని దీనితో 23 లక్షల మంది గొంతు తడి ఆరుతుందని వివరించారు. ఇది గమనించకుండా దీనిపై కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఇకనైనా ఈ ప్రాంత ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారు గమనించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

గురువారం క్యాబినెట్ సమావేశంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం 20.20 ఎకరాలను కేటాయించిందని త్వరలోనే కలెక్టరేట్‌ని కూడా నిర్మిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే గారు స్పందిస్తూ, ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుసని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని అన్నారు. కేవలం రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు.

మార్కాపురం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కందుల నారాయణరెడ్డి గారు తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తితో మార్కాపురం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు అందేలా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

ఈ ప్రెస్ మీట్ లో మార్కాపురం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# 8. 75 కోట్లతో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహుని ఆలయాభివృద్ధి

## పనులను పరిశీలించిన కోటంరెడ్డి తదితరులు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు 8 కోట్ల 75 లక్షల రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని గిరిధర్‌రెడ్డి వెల్లడించారు. నెల్లూరు రూరల్ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి ఫలితంగా నరసింహకొండ అభివృద్ధికి రూ. 8 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు కావడం హర్షణీయమన్నారు. శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తు పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భక్తులు నెల్లూరు రూరల్ ప్రజలు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మంగళపూడి భాస్కర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బెలుమ్ శ్రీనివాసులు రెడ్డి, సింహాద్రి నాయుడు, తోడేటి మురళి, దబ్బుగుంట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆడండి.. గెలవండి.. ప్రపంచాన్ని చూడండి

## క్రీడాకారులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు

నెల్లూరు (చైతన్యరథం): అల్లూరులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ 12వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026 ప్రారంభోత్సవంలో నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సెప్టెంబరు 4, 5, 6 తేదీల్లో మూడు రోజుల పాటు రామకృష్ణ జూనియర్, డిగ్రీ కాలేజ్‌లో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎంపీ ప్రారంభించారు. యరబోలు మురళీకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం ఈ ఛాంపియన్‌షిప్‌ను అల్లూరులో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని చెప్పారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు, యువత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బాల్ బ్యాడ్మింటన్‌ను స్కూల్ గేమ్స్ కేటగిరీలో నేషనల్ గేమ్స్ నుంచి తొలగించినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంపీ తెలిపారు. దీనిపై తనకు ఒక వినతిపత్రం అందిస్తే, బాల్ బ్యాడ్మింటన్‌ను తిరిగి నేషనల్ గేమ్స్‌లో చేర్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను కూడా చిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ తరపున అండం 19 క్రికెట్ ఆడినట్లు ఎంపీ గుర్తు చేసుకున్నారు. ఒక సందర్భంలో ప్రముఖ క్రికెటర్ సునీల్ గావస్కంతో కలిసి ఆడే అవకాశం తనకు లభించిందని తెలిపారు. ఆయనను ఆటోగ్రాఫ్ అడిగినప్పుడు 'ప్లే ద గేమ్ అండ్ సీ ద వరల్డ్' అని రెండు మాటలు రాశారని, అంటే ఆట ఆడండి.. ప్రపంచాన్ని చూడండి అనే సందేశాన్ని ఇచ్చారని చెప్పారు. క్రీడాకారులందరూ కూడా కష్టపడి ఆడి ఆ స్థాయికి ఎదగాలని, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమె కూడా తమ స్థాయి నుంచే ప్రారంభించి ప్రపంచ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగారని గుర్తు చేశారు. క్రీడలు కూడా జీవితంలో కీలకమైన మలుపు తీసుకురాగలవని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఎంపీ గారు కోరారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా పిల్లలను ప్రోత్సహిస్తే వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న అన్ని జిల్లాల క్రీడాకారులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఓడినా, గెలిచినా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక సుబ్బయ్య జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు.

# కోటి మైలురాయిని దాటిన ఇంటింటికీ టీడీపీ



## పల్లా శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్టణం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. నాయకులు, కార్యకర్తల పట్టుదలతో కేవలం 40 రోజుల్లోనే కోటి ఇళ్లను సందర్శించి రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనను, ప్రజలకు అందిన సంక్షేమ వివరాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోపాటు సూపర్ సిక్స్ హామీ అమలు తీరును ప్రజలకు వివరించారు. పార్టీ కేడర్ ప్రజలతో మమేకం కావాలనే సంకల్పానికి ఈ కోటి ఇళ్ల సందర్శన మైలు రాయి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి రోజూ లక్షలాది కుటుంబాలను నేరుగా కలుస్తూ, ప్రజలతో మమేకం అవుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, రెండేళ్ల కూటమి పాలన విజయాలను వివరించడంతోపాటు ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ వారి సమస్యల పరిష్కార దిశగా పార్టీ శ్రేణులు కృషి చేశారు. ఈ మైలురాయి చేరుకోవడం పార్టీ నాయకులు, కార్యకర్తలదే క్రెడిట్. కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుండి నడిపిస్తున్న కార్యకర్తలకు అభినందనలు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనం. పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్



పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.7.09 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాలను ఐదుగురు లబ్ధిదారులకు అందజేసిన పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



# కూటమి ప్రభుత్వం... అభివృద్ధికి నిలువుటద్దం!

## కోటి 80 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): కంకిపాడు మండలం, కందలంపాడు, తెన్నేరు, మారేడుమేక గ్రామాలలో సుమారు కోటి 80 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గుంతలమయమైన రహదారులకు శాశ్వత పరిష్కారం చూపుతూ పెనమలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. గత వారం రోజుల్లోనే సుమారు 12 కోట్ల సాస్కీ నిధులతో పలు కీలక రహదారులకు శంకుస్థాపనలు చేశామని చెప్పారు. ముదునూరు, దోసరపాలెం, కందలంపాడు, కాటూరు, మాణికొండ, ముదునూరు, జబర్లపడి, మారేడుమాక, మాణికొండ,తెన్నేరు తదితర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.. ఇప్పటికే శంకుస్థాపనలు పూర్తయ్యాయని, నెల నుంచి నెలన్నరలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన రోడ్లకు గత ఐదేళ్లలో కనీసం ప్యాచ్‌వర్క్ కూడా చేయకుండా వదిలేయడంతో రహదారులు గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు,రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అభివృద్ధిని అస్తవ్యస్తం చేసిన పాలనను ప్రజలు తిరస్కరించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ,ఆగిపోయిన అభివృద్ధికి మళ్లీ వేగం తీసుకొస్తున్నామని తెలిపారు. దాదాపు 20 ఏళ్ల క్రితం రైతుల నుంచి భూమిని సమకూర్చుకుని ఏర్పాటు చేసిన మారేడుమాక, మాణికొండ లింక్ రోడ్డును సుమారు రూ. 1 కోటి వ్యయంతో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మారేడుమాకలో దాదాపు 90 శాతం రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశామని,మిగిలిన ప్రాంతాల్లో అవసరమైన కనెక్టింగ్ రోడ్లు, ముఖ్యంగా బీసీ కాలనీలో అవసరమైన డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. తెన్నేరు అభివృద్ధికి గత రెండున్నరేళ్లలో వివిధ నిధుల ద్వారా సుమారు 1.50 కోట్లతో పనులు చేపట్టామని తెలిపారు, ఎస్‌ఈ కాలనీ రైల్వే గేటు నుంచి మండపం సెంటర్ వరకు ప్రధాన రహదారిని అభివృద్ధి చేసి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించామని చెప్పారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఎవరు ఏ పార్టీకి ఓటు వేశారు అనేది కాదు, ప్రజలకు ఏం అవసరం ఆ అవసరాన్ని ఎలా తీర్చాలి అన్నదే మా ఆలోచన అని తెలిపారు.

### వైసీపీ మూకలకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సవాల్

ఐదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో గ్రామాల్లో, పట్టణాల్లో వైసీపీ నేతలు చేసిన అభివృద్ధి ఏమిటో,ఎంత నిధులు ఖర్చు చేశారో ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. మేము మాటలతో కాదు,రికార్డులతో ప్రజల ముందుకు వస్తున్నాం అని అన్నారు. ప్రతి గ్రామంలో ఏ తేదీన ఏ పని ప్రారంభించాం, ఎక్కడ శంకుస్థాపన చేశాం,ఎక్కడ ప్రారంభోత్సవం చేశాం,ఎంత నిధులు ఖర్చు చేశాం అనే పూర్తి అభివృద్ధి రికార్డును ప్రజల ముందుంచుతామని తెలిపారు. మున్సిపాలిటీల్లో కూడా ఏ రోడ్డు ఎక్కడ వేశాం, ఎంత నిధులు ఖర్చు చేశాం అనే వివరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం.. రికార్డులతో సమాధానం చెప్పడానికి సిద్ధం అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సవాల్ చేశారు. వైసీపీ నేతలు ముందుగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఐదేళ్లు అధికారం ఇచ్చినప్పుడు మీ గ్రామానికి ఏం చేశారని ప్రశ్నించారు. మీ పట్టణానికి ఏం చేశారు, ఎంత నిధులు తీసుకొచ్చారు, ఎన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశారు? ముందుగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి,ఆ తర్వాతే ప్రజలను ఓటు అడగాలి అని అన్నారు. పెనమలూరు నియోజకవర్గ ప్రజలు గతాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాలని,ఈ రెండున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి పనితీరును బేరీజు వేసుకోవాలని కోరారు. పెనమలూరు ప్రగతి కోసం...కూటమి అభ్యర్థులను గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





# రమేష్‌బాబు సేవలు అమోఘం

## అట్లాంటాలో భారత కాన్సుల్ జనరల్‌కు ఘన వీడ్కోలు

### తానా, తామా ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం

**అట్లాంటా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా) ఆధ్వర్యంలో భారత కాన్సుల్ జనరల్‌గా పనిచేసిన రమేష్‌బాబు లక్ష్మణన్ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ముఖ్యంగా తెలుగువాళ్లకు ఆయన అందించిన విశిష్ట సేవలు, నిరంతర సహకారానికి కృతజ్ఞతగా తానా ఈవీపీ శ్రీనివాస్ లావు, తానా పూర్వ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తామా అధ్యక్షురాలు సునీత పొట్నూరి, తానా ఫౌండేషన్ ట్రస్టీ, తామా చైర్మన్ మధుకర్ యార్లగడ్డ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ రమేష్‌బాబు మాట్లాడుతూ... తన మూడేళ్ల పదవీకాలాన్ని, అట్లాంటాలోని భారతీయ సముదాయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అంజయ్య చౌదరి మాట్లాడుతూ... తానా వారసత్వాన్ని, అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా నిలిచే 'టీమ్ స్క్వేర్' సేవలను ప్రస్తావించారు. అమెరికాలోని భారత కాన్సులేట్లతో టీమ్ స్క్వేర్ వలంటీర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కాన్సులేట్ అధికార యంత్రాంగం సహకారం అందించాలని కోరారు.

మధుకర్ యార్లగడ్డ మాట్లాడుతూ టీమ్ స్క్వేర్ అవసరాలకు తక్షణం స్పందించే కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రతినిధి మిని నాయర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సునీత పొట్నూరి మాట్లాడుతూ తామా క్లినిక్ ల్యాబ్ సేవలను ప్రారంభించడంతో పాటు కాన్సులేట్ రక్తదాన శిబిరాల నిర్వహణలో రమేష్‌బాబు చూపిన చొరవను గుర్తు చేసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ లావు, శేఖర్ కొల్లు (తానా ఆర్‌ఆర్, తామా సాహిత్య కార్యదర్శి) రమేష్‌బాబును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. స్వల్ప వ్యవధిలోనే ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేసిన తెలుగు సంఘాలకు, ఇతర స్థానిక సంస్థలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాణి గడ్డం యాంకరింగ్ బాధ్యతలు నిర్వర్తించగా... ప్రవీణ్ పురం సెలబ్రేషన్స్ బాంక్వెట్ హాల్ (వేదిక) వ్యవహారాలను, నారాయణ పల్లా డీజేను, రాగ వాహిని బృందం-ప్రియ మాధవ్, సందీప్ కోవెల, శరత్ రమేష్ సంగీత కార్యక్రమాలను సమన్వయం చేయగా భీమాస్ పాకశాల, రెడ్ చిల్లీస్ భోజనాలు అందించారు. ఈవెంట్ విజయవంతం కావడానికి సురేష్ కె.వోలా (ఛాయాగ్రహణం) సహకరించారు. అట్లాంటా తెలుగు సముదాయం ఐక్యతకు అద్దంపట్టిన ఈ కార్యక్రమం ఒక వీడ్కోలు వేడుకగానే కాకుండా సమష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. రమేష్‌బాబు లక్ష్మణన్ దంపతుల భవిష్యత్తు ప్రయాణంలో మరిన్ని విజయాలు అందాలని తానా, తామా సంస్థలు ఆకాంక్షించాయి.

# అమెరికాలో భారతీయ యువతి ఘనత

## 'మిస్ టీన్ యూఎస్ఏ'గా కిరణ్ రెడ్డి

**ఫ్లోరిడా/జార్జియా:** అమెరికా అందాల పోటీల చరిత్రలో భారతీయ సంతతికి చెందిన 18 ఏళ్ల విద్యార్థిని కిరణ్ రెడ్డి చారిత్రక రికార్డు నెలకొల్పారు. ఫ్లోరిడాలోని మియామిలో ఇటీవల నిర్వహించిన 44వ 'మిస్ టీన్ యూఎస్ఏ' పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టైటిల్ గెలుచుకుంది. 50 రాష్ట్రాలకు చెందిన ప్రత్యర్థులను వెనక్కి నెట్టి ప్రతిష్టాత్మక కిరీటాన్ని కైవసం చేసుకుంది. జార్జియా రాష్ట్రంలోని డగ్లస్ నగరం కాఫీ కౌంటీకి చెందిన కిరణ్ రెడ్డి గతంలో 'మిస్ జార్జియా టీన్ యూఎస్ఏ' టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయురాలిగా నిలిచింది. ఇప్పుడు జాతీయ స్థాయిలో 'మిస్ టీన్ యూఎస్ఏ' విజేతగా నిలిచిన తొలి భారతీయురాలిగా రికార్డు సృష్టించింది. గత విజేత మైలిన్ మార్ష్ (మిస్సోరి) నుంచి కిరణ్ రెడ్డి కిరీటం అందుకుంది. విజయం అనంతరం కిరణ్ రెడ్డి మాట్లాడుతూ... "అమెరికా, జార్జియా తరఫున ప్రాతినిధ్యం వహించడం, నేను ఎదుగుతున్నప్పుడు నాకు కావాలనుకున్న రోల్ మోడల్‌గా ఈరోజు నిలవడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆనందం వ్యక్తం చేసింది.

**విద్యా నేపథ్యం:** కిరణ్ రెడ్డి కాఫీ హైస్కూల్ నుంచి వాలిడిక్టోరియన్ (టాపర్)గా ఉత్తీర్ణురాలైంది. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ జార్జియాలో 'ప్రీ-మెడికల్ ట్రాక్'లో బయాలజికల్ సైన్సెస్ చదువుతోంది. భవిష్యత్తులో హెల్త్‌కేర్ విభాగంలో సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

15 ఏళ్ల వయసులోనే పోటీ ప్రపంచంలోకి



అడుగుపెట్టిన కిరణ్ రెడ్డి వరుసగా రెండేళ్లపాటు రన్నరప్‌గా నిలిచి తీవ్ర కృషి ద్వారా విజేతగా నిలిచింది. జాతీయ విజేతగా నిలిచిన ఆమె ఈ ఏడాది అక్టోబరులో కంబోడియాలోని నామ్‌పెన్‌లో జరిగే 'మిస్ టీన్ యూనివర్స్' అంతర్జాతీయ పోటీల్లో అమెరికా తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.

# తెలుగు భాషను పరిరక్షిస్తాం

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు


### 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో ఘనంగా 95వ అంతర్జాల సమావేశం

**డాలస్, టెక్సాస్:** తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాలుగా 'నెల నెలా తెలుగు వెలుగు' పేరుతో ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో 'తెలుగే మన వెలుగు' అంశంపై 95వ అంతర్జాల సమావేశం నిర్వహించారు. సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఉల్లాసంగా జరిగింది.

ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు కీలకోపన్యాసం చేస్తూ... తెలుగు భాష పరిరక్షణ, పరివ్యాప్తికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసి తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై విధివిధానాలను రూపొందిస్తామన్నారు. తెలుగు భాషకు అద్భుతమైన సేవ చేసిన మహనీయులను, ప్రముఖ వ్యక్తులను ఎన్నటికీ మరిచిపోకూడదన్నారు. అందువల్లనే మా ప్రాంతంలో పుట్టిన తిరుపతి వెంకటకవులైన దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి విగ్రహాలను ఉండి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా కడుతున్న ఒక బ్రిడ్జికి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు పేరు పెడతామని వెల్లడించారు. ఇలాంటి మహానుభావులు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... ఆంగ్ల భాష ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుంటూనే తెలుగు భాషను నిలబెట్టుకోవడంలో తల్లిదండ్రుల బాధ్యత గురుతరమైనదన్నారు. ప్రభుత్వం అన్ని శాఖల్లో తెలుగు భాషనే వాడాలని, పరిపాలనా భాషగా తెలుగు ఉండాలని, ఆంగ్లంలో వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే తెలుగులో అనువాదం అయ్యేలా చూడాలని కోరారు. తద్వారా ఆంగ్లం, తెలుగు రెండు భాషలు వచ్చిన వారికి కొన్ని ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కనీసం ఐదో తరగతి వరకైనా మాతృ భాషలో విద్యా బోధన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ముఖ్య అతిథి ఆచార్య డాక్టర్ శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ...




ఎన్ని భాషల్లోని పదాలనైనా అవలీలగా తనలో మిళితం చేసుకోగల శక్తి ఉన్న గొప్ప భాష తెలుగు అన్నారు. పరభాషీయులు, శ్రీకృష్ణదేవరాయలు సహా విదేశీయులు సైతం మన తెలుగు భాషా వైభవాన్ని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. తెలుగు భాషను విస్తృతం చెయ్యడంలో నిర్లక్ష్యం తగదన్నారు. విశిష్ట అతిథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు రేగుళ్ల మల్లికార్జునరావు తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణకు పాటుపడుతున్న వారికి ప్రతి సంవత్సరం తెలుగు భాషా పురస్కారాలు, కళారత్న పురస్కారాలు అందజేస్తున్నామని చెప్పారు.

గిడుగు రామమూర్తి మునిమనుమరాలు గిడుగు లక్ష్మీకాంతికృష్ణ మాట్లాడుతూ తన ముత్తాత ఎన్నో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా తీర్చిదిద్దారన్నారు. తాము కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గిడుగు రామమూర్తి ఫౌండేషన్‌ను స్థాపించి ప్రతి సంవత్సరం భాష, సాహిత్య వికాసాల కోసం కృషి చేసిన వారికి పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకుడు డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడుతూ... తెలుగుకు ప్రాచీన భాష హోదా తెచ్చుకోవడంలో సఫలీకృతం అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోవడంలో వెనుకబడే ఉన్నామన్నారు. ఈ విషయంలో ఎంపీలు సహకరించాలని కోరారు.

తెలుగు భాషోద్యమ సమాఖ్య కార్యదర్శి డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలకు తెలుగు భాషను నేర్పడంలో అధునాతనమైన పద్ధతులు వాడాలని, కేవలం వారికి వచ్చే మార్కులతో సంతృప్తిపడకుండా వారికి భాష ఎంతవరకు పట్టుబడుతుందో ఆలోచించాలన్నారు. క్షేత్రస్థాయిలో మార్పులపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ రమేష్ కందుల మాట్లాడుతూ.. కాలక్రమేణా తెలుగు భాష అన్ని రంగాల్లో మార్పులు చెందుతూ వస్తోందన్నారు. అందరం కలసి తెలుగు భాషకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అతిథులకు, అంతర్జాల సమావేశం విజయవంతానికి సహకరించిన వారందరికీ తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇటలీ అత్యంత సుదీర్ఘ ప్రధానిగా మెలోని

**భారత ప్రధాని మోదీ అభినందనలు**



రోమ్/న్యూఢిల్లీ: రెండో ప్రపంచ యుద్ధానంతరం ఇటలీ రాజకీయ చరిత్రలో సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పదవిలో ఉన్న తొలి మహిళా ప్రధానిగా జార్జియా మెలోని చారిత్రాత్మక రికార్డు సృష్టించారు. ప్రధానిగా 1,413 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆమె... గతంలో మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ పేరిట ఉన్న 1,412 రోజుల నిరంతర అధికార రికార్డును అధిగమించారు. ఈ ఘనత సాధించిన నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ఆత్మీయ స్నేహితురాలు మెలోనికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ప్రధాని మోదీ స్పందిస్తూ మెలోని పాలనను కొనియాడారు. ఇటలీ సుదీర్ఘ ప్రధానిగా మెలోని సాధించిన ఈ మైలురాయి, ఆ దేశ ప్రజలు ఆమె నాయకత్వంపై ఉంచిన తిరుగులేని విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనమని అభివర్ణించారు. భారత్-ఇటలీ మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మెలోని స్నేహపూర్వక చొరవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల సమృద్ధి, ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటలీతో రాబోయే రోజుల్లోనూ కలిసి పనిచేయడానికి భారత్ ఎదురుచూస్తోందని పునరుద్ఘాటించారు.

## డ్రగ్స్ టెస్టులో పైలట్ విఫలం

**సస్పెండ్ చేసిన ఎయిరిండియా**




ఢిల్లీ: ఇటీవల పుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానం గాల్లో తీవ్ర కుదుపులు, గందరగోళానికి గురైన ఘటనలో విమాన ప్రధాన పైలట్ గంజాయి ఉపయోగించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. దీంతో ఎయిర్ ఇండియా సంస్థ తన 'జీరో టాలరెన్స్' (సహించేది లేదనే) విధానంలో భాగంగా సదరు పైలట్‌ను ఉద్యోగం నుంచి తక్షణం తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతా నిబంధనలు, ప్రయాణికుల రక్షణ విషయంలో రాజీపడేది లేదని, ఇలాంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు ఉంటాయని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది.

అసలేం జరిగింది:ఆగస్టు 4న పుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ఇండియా AI 2379విమానంలో 137మంది ప్రయాణికులు,ఇద్దరు పైలట్లు, ఆరుగురు కేబిన్ సిబ్బందితో కలిపి మొత్తం 145 మంది ప్రయాణిస్తున్నారు. విమానం గాల్లో ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా 300 అడుగుల ఎత్తు నుంచి కిందకు పడిపోయింది. దాంతో తీవ్రమైన కుదుపు ఏర్పడి సీటు బెల్టులు ధరించని 24 మంది ప్రయాణికులు, సిబ్బంది గాయపడ్డారు. అందులో నలుగురికి వెన్నుముక, మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. విమానం ఢిల్లీలో ల్యాండ్ అయినతర్వాత సంఘటనపై దర్యాప్తు చేపట్టిన 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' ప్రాథమిక నివేదికను విడుదలచేసింది. విమాన ప్రధాన పైలట్‌కు నిర్వహించిన మెడికల్ స్క్రీ నింగ్, కన్ఫర్మేటరీ పరీక్షల్లో అతడు సైకోయాక్టివ్ సబ్ స్టాన్స్ (గంజాయి) సేవించినట్లు నిర్ధారణ అయింది. విమాన నిపుణులు, కమాండింగ్ పైలట్ ఇలా మత్తు పదార్థాలు వాడటం అత్యంత ప్రమాదకరమైన విషయమని...దీనిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్‌సివిల్ ఏవియేషన్ కఠినచర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.విమానం ఎత్తు తగ్గిపోవడానికి హైడ్రాలిక్ సిస్టమ్స్‌లో ఏర్పడిన తాత్కాలిక సమస్యలు కూడా కారణమని ప్రాథమిక నివేదిక పేర్కొంది.

*ఎయిర్ ఇండియా ముందస్తు చర్యలు*

ఈ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ఎయిర్ ఇండియా తన పైలట్లు అందరి భద్రతా ప్రమాణాలను పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందస్తు జాగ్రత్తగా తమ విమానయాన సంస్థలోని 100శాతం మంది పైలట్లకు స్వచ్ఛందంగా డ్రగ్స్, సైకోయాక్టివ్ పదార్థాల తనిఖీలు నిర్వహించడం ప్రారంభించింది. డ్రగ్ టెస్ట్‌లో విఫలమైన పుకెట్-ఢిల్లీ విమాన పైలట్‌ను ఎయిర్ ఇండియా వెంటనే తొలగించింది.

# 'ఇస్రో' ప్రయోగం సక్సెస్

**నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్17**

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో చారిత్రక విజయాన్ని అందుకుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి శుక్రవారం తెల్లవారుజామున చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతమైంది. ఈ వాహక నౌక ద్వారా 2,367 కిలోల బరువున్న ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి కచ్చితత్వంతో ప్రవేశపెట్టారు. దేశ రక్షణ, విపత్తుల నిర్వహణతో పాటు వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ వంటి రంగాల్లో ఈ ఉపగ్రహం కీలక సేవలు అందించనుంది. శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన సుమారు 18 నిమిషాల తర్వాత 3.13 గంటలకు ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (సబ్-జీటీఓ)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఈ కక్ష్యలో పెరిజీ 170 కిలోమీటర్లు, అపోజీ 28,934 కిలోమీటర్లుగా ఉంది. సుమారు 51.7 మీటర్ల ఎత్తు, 420.5 టన్నుల బరువున్న జీఎస్ఎల్వీ-ఎఫ్17 ద్వారా చేపట్టిన జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ ప్రయోగం.



### భూవీక్షణలో అత్యాధునిక సాంకేతికత

ఈఓఎస్-05 అత్యాధునిక భూ పరిశీలన సామర్థ్యాలతో రూపొందించిన ఉపగ్రహం. ఇందులోని ప్రత్యేక ఇమేజింగ్ పేలోడ్ ద్వారా విస్తృత ప్రాంతాలను అత్యంత స్పష్టతతో చిత్రీకరించవచ్చు. భూస్థిర కక్ష్యలో ఉండే ఈ ఉపగ్రహం భారత ఉప ఖండాన్ని తరచుగా పరిశీలించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఒకే ఫ్రేమ్‌లో దక్షిణాసియాలోని విస్తారమైన ప్రాంతాన్ని చిత్రీకరించడంతో పాటు దాదాపు పది నిమిషాల వ్యవధిలోనే చిత్రాలను అందించగల సామర్థ్యం దీనికి ఉందని ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి.

ఈఓఎస్-05లోని ఎంఎక్స్-వీఎన్ఆర్ పేలోడ్ అత్యుత్తమ స్పేషియల్ రిజల్యూషన్‌తో భూ పరిశీలనకు ఉపయోగపడనుంది. జియోసింక్రోనస్ కక్ష్యలో ఇంత అధునాతన ఇమేజింగ్ సామర్థ్యం కలిగిన ఉపగ్రహం భూ పరిశీలన రంగంలో కీలక ముందడుగుగా నిలవనుంది.

### రక్షణ, విపత్తుల నిర్వహణలో కీలకం

సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితులను పర్యవేక్షించడం, కీలక ప్రాంతాల్లో మార్పులను గుర్తించడం వంటి రక్షణ అవసరాలకు ఉపగ్రహం నుంచి అందే చిత్రాలు ఉపయోగపడనున్నాయి. అదే సమయంలో వరదలు, తుపాన్లు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభావిత ప్రాంతాలను వేగంగా గుర్తించేందుకు ఈఓఎస్-05 డేటా దోహదపడనుంది. సహాయక చర్యలు, రెస్క్యూ ఆపరేషన్లు, అత్యవసర ప్రణాళికలను మరింత సమర్థంగా రూపొందించేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంది.

పంటల పరిస్థితి, సాగు విస్తీర్ణం, భూమిలో తేమ, నీటి వనరులు వంటి అంశాలను పర్యవేక్షించేందుకు భూ పరిశీలన ఉపగ్రహాల డేటా కీలకం. ఈఓఎస్-05 నుంచి లభించే సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలు, నీటి నిర్వహణ, పంటల అంచనాల్లో ఉపయోగించవచ్చు. అడవుల విస్తీర్ణంలో మార్పులు, పట్టణ ప్రాంతాల విస్తరణ, భూ వినియోగంలో మార్పులు, సహజ వనరుల పరిస్థితిని దీర్ఘకాలంగా పర్యవేక్షించేందుకు కూడా ఈ ఉపగ్రహం దోహదపడనుంది.

### స్వదేశీ క్రయోజెనిక్ ఇంజన్ కీలక పాత్ర

జీఎస్ఎల్వీ-ఎఫ్17 మూడు దశల ప్రయోగ వాహకనౌక. ఇందులో అత్యంత క్లిష్టమైన స్వదేశీ క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ సమర్థంగా పనిచేయడం ప్రయోగ విజయానికి కీలకంగా నిలిచింది. ఉపగ్రహాన్ని తొలుత సబ్-జీటీఓలోకి ప్రవేశపెట్టగా.. అనంతరం ఉపగ్రహంలోని ఆన్‌బోర్డ్ ప్రొపల్షన్ వ్యవస్థ సాయంతో దాన్ని తుది జియోస్టేషనరీ కక్ష్యలోకి చేర్చే ప్రక్రియ కొనసాగనుంది.

### వర్షంలోనూ ప్రయోగాన్ని వీక్షించిన సందర్శకులు

జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు లాంచ్ వ్యూ గ్యాలరీకి సుమారు 1,500 మంది సందర్శకులు తరలివచ్చారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచే వర్షం కురుస్తున్నప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. వర్షంలో తడుస్తూనే రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన అద్భుత ఘట్టాన్ని వీక్షించారు.

### అంతరిక్ష రంగంలో భారత్‌కు మరింత బలం

ఈఓఎస్-05 ప్రయోగం కేవలం మరో ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాకుండా భారత భూ పరిశీలన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక మిషన్‌గా నిలిచింది. రక్షణ, విపత్తుల నిర్వహణ నుంచి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వరకు అనేక రంగాలకు ఉపయోగపడే ఉపగ్రహ డేటాను అందించనుంది. స్వదేశీ రాకెట్లు, క్రయోజెనిక్ సాంకేతికత, అధునాతన ఉపగ్రహ వ్యవస్థలతో అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతికి జీఎస్ఎల్వీ-ఎఫ్17 విజయం మరో నిదర్శనంగా నిలిచింది.

### ఇది మా తొలి విజయం: ఇస్రో ఛైర్మన్ నారాయణన్

ఈ ఆర్థిక సంవత్సరంలో జీఎస్ఎల్వీ-ఎఫ్17 మిషన్ సక్సెస్ కావడం తొలి విజయమని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. మరో ఆరు ప్రయోగాలు నిర్వహిస్తామని చెప్పారు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 మిషన్ విజయవంతమైన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ భారతదేశ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు సంబంధించిన మొదటి ప్రయోగం త్వరలోనే నిర్వహిస్తామని వెల్లడించారు. షార్ అంతరిక్ష కేంద్రంలోని ఉద్యోగుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయన్నారు.


### దేశానికి ఎంతో గర్వకారణమైన క్షణం: ప్రధాని మోదీ

జీఎస్ఎల్వీ-ఎఫ్17 విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశంసలు కురిపించారు. 'ఇస్రో సాధించిన మరో అద్భుతమైన విజయం ఇది. మన దేశానికి ఇది ఎంతో గర్వకారణమైన క్షణం. అంతరిక్ష రంగంలో భారత సాంకేతిక సామర్థ్యానికి, ఆవిష్కరణలకు, విస్తృత పరిధికి ఈ ప్రయోగం ప్రత్యక్ష ప్రతీకగా నిలిచింది' అని కొనియాడారు. ఇస్రో, భారతీయ పరిశ్రమల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న సహకారాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ భాగస్వామ్యం దేశీయ అంతరిక్ష రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, మన అంతరిక్ష సామర్థ్యాన్ని బహుళ విధిగా బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు.

# 'డిజిటల్ అరెస్టు' కేసులపై సీబీఐ ఉక్కుపాదం

**20 రాష్ట్రాల్లో సోదాలు... ముగ్గురు సూత్రధారుల అరెస్టు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' సైబర్ నేరాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఉక్కుపాదం మోపింది. 'ఆపరేషన్ చక్ర-VI'లో భాగంగా 20 రాష్ట్రాల్లోని 89 ప్రాంతాల్లో సీబీఐ ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టింది. సైబర్ బాధితులనుంచి కొల్లగొట్టిన సొమ్మును స్వీకరించడం, దారి మళ్లించడం, పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించిన ముగ్గురు నిందితులను సీబీఐ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులమని చెప్పి నకిలీ గుర్తింపు కార్డులు చూపి జనాల్ని డిజిటల్ అరెస్టులు చేస్తూ ఈ సైబర్ ముఠాలు అనేక ఆరాచకాలకు పాల్పడుతున్నాయి. బాధితుల్ని భయభ్రాంతులకు గురిచేసి వారి నుంచి కోట్లాది రూపాయలు గుంజుతున్నాయి. ఈ ముఠాలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ తాజాగా తనిఖీలు చేపట్టింది. కాగా వివిధ రాష్ట్రాల నుంచి సీబీఐ స్వీకరించిన మూడు కీలక డిజిటల్ అరెస్ట్ కేసుల్లో బాధితులను నెల తరబడి డిజిటల్‌గా బంధించి




మొత్తం రూ.42.36కోట్లు దండుకున్నారు.

బిట్స్ పిలానీ కేసు: బాధితుడిని మూడు నెలల పాటు డిజిటల్ అరెస్టు చేసి రూ.7.67కోట్లు కాజేశారు.

గుజరాత్ కేసు: పోలీసుల పేరిట నమ్మించి ఒక వృద్ధుని మూడు నెలలు డిజిటల్‌గా బంధించి ఏకంగా రూ.19.24 కోట్లు వసూలు చేశారు.

కర్ణాటక కేసు:బాధితుడిని నెలరోజులు భయాందోళనకు గురిచేసి రూ.15.45కోట్లు దోచుకున్నారు.

20 రాష్ట్రాల్లో విస్తృత తనిఖీలు: ఫైనాన్షియల్, సాంకేతిక సమాచారాన్ని, బ్యాంకు ఖాతాల డేటాను విశ్లేషించిన తర్వాత సీబీఐ 89 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో బ్యాంకు రికార్డులు, డిజిటల్ డివైజ్‌లు, కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుంది. ఈ నగదు ఎక్కడెక్కడికి మళ్లిందో తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ డిజిటల్ అరెస్ట్ వ్యవహారాలకు సంబంధించి హ్యాండ్లింగ్, మనీ లాండరింగ్‌లో పాల్గొన్న ముగ్గురిని సీబీఐ అరెస్టు చేసింది.

### చిక్కిన ముగ్గురు సూత్రధారులు

ఆకాష్ (హర్యానా): ఇతని ఖాతాలోకి రూ.1.95 కోట్లు రాగా అదే రోజు ఆ డబ్బును ఇతర ఖాతాలకు మళ్లించాడు.

రాజా కర్మాకర్ (కోల్‌కతా): ఇతని కంపెనీ ఖాతాలోకి రూ.1.5 కోట్ల మోసం సొమ్ము జమ అయ్యింది.

జ్యోతి రాణి: ఈమె తన ఖాతాలోకి వచ్చిన సొమ్ములో కొంత భాగాన్ని నగదు రూపంలో విత్‌డ్రా చేసి మిగిలిన మొత్తాన్ని ఇతర ఖాతాలకు పంపిణీ చేసింది.

# 9 రోజులు 'హరేకృష్ణ మంత్రం' జపం

### కృష్ణాష్టమి రోజున వరద బాధితుడి గుర్తింపు

నేపాల్ వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తొమ్మిదో రోజైన శుక్రవారం ఇద్దరు బతికి బయటపడ్డ సంగతి తెలిసిందే. నేపాల్‌లోని త్రిశూలి 3ఏ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరిని సహాయక బృందాలు కాపాడాయి. తొమ్మిది రోజులుగా వీరు మృత్యువుతో పోరాడి గెలిచారు. సహాయం కోసం ఎదురుచూసిన వారి ఆశలు ఫలించాయి.

అలా బయటపడ్డ ఇద్దరిలో సంజయ్ సాహ్ ఒకరు. ఈ 9 రోజులు తాను 'హరేకృష్ణ మహామంత్రం' జపించానని ఆయన వెల్లడించారు. తొమ్మిది రోజులు తాను సాయం కోసం ఎదురుచూస్తూ, హరేకృష్ణ మహామంత్రం జపిస్తూ ఉండిపోయానని చెప్పారు. ఆయన్ను ఆ శ్రీ కృష్ణుడు జన్మించిన కృష్ణాష్టమి రోజున కాపాడటం విశేషంగా స్థానికులు చెప్తున్నారు. సంజయ్ సాహ్ నేపాల్‌లోని మాదేశ్ ప్రావిన్స్ సప్తారి జిల్లాకు చెందిన వ్యక్తి. ఆయన నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీలో పని చేస్తున్నారు. నేపాల్ సహాయక బృందాలు గుర్తించిన తర్వాత త్రిశూలిలోని ఆస్పత్రికి తరలించి చికిత్స



అందిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఏ ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. మరోవైపు సంజయ్ సాహ్‌తోపాటు టన్నెల్ నుంచి రక్షించిన కబీర్ మహాజన్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయనకు కూడా ప్రాణాపాయం ఏమీ లేదని తెలుస్తోంది. ఇంకా అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# రూ.768 కోట్ల ఆయుధాల కుంభకోణం

### ఎస్తోనియా రక్షణ మంత్రి రాజీనామా!

తల్లిన్ (ఎస్తోనియా): ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఆయుధాల కొనుగోలు ఒప్పందంలో భారీ అక్రమాలు చోటుచేసుకోవడంతో ఎస్తోనియా రక్షణ మంత్రి హన్నో పెవ్‌కుర్ తన పదవికి రాజీనామా చేశారు. సుమారు 70 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో రూ.768.50 కోట్లు) విలువైన ఆరంభ నిధుల వినియోగంలో తీవ్ర అవకతవకలు జరిగినట్లు ఆడిట్‌లో తేలడంతో ఆయన నైతిక బాధ్యత వహిస్తూ తప్పుకున్నారు. ఈ కేసులో భారత్‌కు చెందిన ప్రముఖ సంస్థ కేంద్ర బిందువుగా మారడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.



**ఒప్పందం ఏమిటి? వివాదం ఎలా మొదలైంది?**

రష్యాతో సరిహద్దులు కలిగిన నాటో సభ్యదేశమైన ఎస్తోనియా, ఉక్రెయిన్‌కు ఫిరంగి మందుగుండు సామగ్రి సరఫరా చేసేందుకు ఇటలీకి చెందిన 'డేటాసెల్' కంపెనీతో ఒప్పందం చేసుకుంది. డేటాసెల్ కంపెనీ 2024 ప్రారంభంలో భారతదేశానికి చెందిన 'నేకో డిఫెన్స్ మ్యునిషన్స్' కొనుగోలు చేసింది. యూరోపియన్ యూనియన్ ఫండ్స్ ద్వారా లభించిన నిధుల నుంచి ఎస్తోనియా ఈ కంపెనీకి దశలవారీగా రూ. 768.50 కోట్లకు పైగా ముందస్తుగా చెల్లించింది. 2025లో ఈ మందుగుండు సామగ్రి సరఫరా అయినప్పటికీ అవి తీవ్ర నాణ్యతా లోపాలతో ఉన్నాయని, ఉక్రెయిన్ యుద్ధభూమికి పంపేందుకు ఏమాత్రం పనికిరావని ఎస్తోనియా తేల్చింది.

**పరస్పర ఆరోపణలు - కోర్టు మెట్లెక్కిన వివాదం**

సరిగా పనిచేయని ఆయుధాలు ఇవ్వడంతో చెల్లించిన సొమ్మును తిరిగి ఇచ్చేయాలని ఎస్తోనియా డిమాండ్ చేయగా... డేటాసెల్ సంస్థ ఆ ఆరోపణలను ఖండించింది. తాము గడువులోపే 59 మిలియన్ యూరోల సామగ్రిని నాణ్యతతో అందించామని, ఈయూ నిబంధనలు మార్చడం వల్లే ఎస్తోనియా సాకులు చెప్తోందని స్పష్టం చేస్తూ కౌంటర్ కేసు వేసింది. ప్రస్తుతం ఈ వివాదం ప్రతిపాన్స్‌లోని ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ వేదిక వద్ద విచారణలో ఉంది. ఇటీవల ఎస్తోనియా నేషనల్ ఆడిట్ ఆఫీస్ జరిపిన విచారణలో ఆయుధాల కొనుగోళ్లలోనూ, రక్షణ నిధుల నిర్వహణలోనూ తీవ్ర లోపాలున్నట్లు నివేదిక ఇచ్చింది. ప్రతిపక్షాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో పాటు నేరపూరిత విచారణ ప్రారంభమవ్వడంతో రక్షణ మంత్రి హన్నో పెవ్‌కుర్ రాజీనామా చేయక తప్పలేదు.

# ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సైనిక విన్యాసాలకు 'నోటం' జారీ

### ఆందోళనలో పాకిస్తాన్



ఇండియా సైనిక కార్యకలా పాలను ప్రారంభించిందంటే చాలు పాకిస్తాన్‌లో వణుకు ప్రారంభమవుతుంది. తాజా పరి ణామాలే ఇందుకు ఉదాహరణ. భారత నావికాదళం త్వరలో సైనిక విన్యాసాలు నిర్వహించే దుకు నోటం (నోటీస్ టు ఎయిర్ మిషన్స్) జారీ చేసింది. నావికాదళానికి సంబంధించిన సైనిక విన్యాసాలకు సంబంధించిన ఏర్పాట్ల కోసం ఈ నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులోని రాజస్థాన్‌లో ఈ నెల 21 నుంచి అక్టోబరు 7వ తేదీ వరకు సైనిక విన్యాసాలు కొనసాగుతాయి. అయితే భారత్ ఎయిర్‌ఫోర్స్ సైనిక విన్యాసాలు చేసేందుకు సిద్ధమవుతుంటే పాకిస్తాన్ వణికిపోతోంది. పాకిస్తాన్ రక్షణ శాఖ అధికారులు ఆకస్మికంగా ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఇండియా చేపట్టనున్న సైనిక విన్యాసాలపై సమీక్ష నిర్వహించారు. ఇస్లామాబాద్‌లో ఉన్న భద్రతా దళాల చీఫ్ ఆధ్వర్యంలో ఈ సమీక్ష జరిగింది. ఇండియా-పాక్ సరిహద్దులో ఈ సైనిక విన్యాసాల వల్ల కలిగే పరిణామాలపై చర్చించారు. ఇదే సమయంలో భారత సరిహద్దులో నిఘా పెంచాలని అక్కడి సైనిక అధికారులు ఆదేశించారు. మన సైనిక విన్యాసాల్ని పాక్ సైన్యం నిరంతరం పర్యవేక్షించనుంది. భారత వైమానిక దళానికి సంబంధించి చేపట్టే మార్పులు, సంసిద్ధత, నిషేధాలు వంటి అంశాలపై విమాన ఆపరేటర్లు, సంబంధికులకు అందే రక్షణ నోటిఫికేషన్ నోటం. సైనిక డ్రిల్స్ నిర్వహిస్తున్నప్పుడు మామూలుగానే నోటం జారీ చేస్తుంటారు. ఎయిర్‌స్పేస్‌లో నిషేధాజ్ఞలు, భద్రత వంటివి దీని పరిధిలోకి వస్తాయి.

# ఫిబ్రవరి వరకు 100శాతం ఎల్‌నినో

### కన్ఫర్మ్ చేసిన డబ్ల్యూఎంవో




రాబోయే రోజుల్లో ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు మరింత భీకరంగా మారనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 100 శాతం వాతావరణం మరింత వేడిగా మారుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) హెచ్చరిక జారీ చేసింది. భూమధ్యరేఖ సమీపంలోని పసిఫిక్ సముద్రంలో వాతావరణ పరిస్థితులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. దాని ప్రభావం వచ్చే ఏడాది వరకు కొనసాగుతుందని కన్ఫర్మ్ చేసింది. దీనివల్ల వర్షాలు, వాతావరణంలో మార్పులు జరగనున్నాయి. కొన్నిచోట్ల ఆకస్మిక వరదలు సంభవించనున్నాయి. మరికొన్ని ప్రదేశాల్లో కరువు తాండవించనుంది. ఇక కొన్ని ప్రాంతాల్లో వేడి వాతావరణం ఉంటుందని ప్రపంచ వాతావరణ సంస్థ తెలిపింది. డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో దీనిపై ఓ ప్రకటన చేశారు. స్పానిష్‌లో ఎల్‌నినోను చిన్న పిల్లోడిగా భావిస్తారని, కానీ ప్రపంచవ్యాప్తంగా పెను విధ్వంసాలు సృష్టించే సామర్థ్యం దానికి ఉంటుందని ఆమె అన్నారు. ఇప్పటికే ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని, అనేక ప్రాంతాల్లో కరవులు, వరదలు వస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ఉధృతం అవుతుందని, దీనివల్ల ప్రభావం కూడా పెరుగుతుందని ఆమె చెప్పారు. అయితే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు ఉంటాయని భారతీయ వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసిన కొన్ని రోజుల్లోనే ప్రపంచ వాతావరణ శాఖ కూడా హెచ్చరించడం గమనార్హం.

# చమురు చోరీ చేసేందుకు పైప్‌లైన్ ధ్వంసం

### విష వాయువులు విడుదలై 37 మంది మృతి



నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆయిల్ చోరీ చేసేందుకు పైప్‌లైన్‌ను ధ్వంసం చేయగా.. అందులోంచి విష వాయువులు విడుదలై 37 మంది మరణించారు. ఈ ఘటన దక్షిణ నైజీరియాలోని రివర్స్ స్టేట్‌లో ఉన్న ఒక్రికాలో గురువారం అర్ధరాత్రి జరిగింది. ఈ విషయంపై స్థానిక 'ద యూత్స్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ అడ్వోకసీ సెంటర్' శుక్రవారం కొన్ని వివరాలు వెల్లడించింది. స్థానికంగా ఒకారి జెట్టి ప్రాంతంలో ఒక చమురు సంస్థకు సంబంధించిన భారీ పైప్‌లైన్ ఉంది. ఇందులో సాధారణంగా క్రూడాయిల్ సరఫరా అవుతుంటుంది. గురువారం రాత్రి కొందరు స్థానిక దొంగలు బోట్లలో వచ్చి, ఈ క్రూడాయిల్ పైప్‌లైన్ పగులగొట్టేందుకు ప్రయత్నించారు. ఇందులోంచి చమురును దొంగిలించి తీసుకెళ్దామనుకున్నారు. ఈ క్రమంలో పైప్‌లైన్‌ను పగులగొట్టగానే అందులోంచి భారీ స్థాయిలో విష వాయువులు విడుదలయ్యాయి. దీంతో ఆ విష వాయువులు పీల్చి 37 మంది మరణించారు. మృతులకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఇంకా వారి మృతదేహాలు నీటిలో తేలుతున్నాయి. మృతదేహాల్ని వెలికితీసే చర్యలు చేపట్టారు. అయితే ఈ పరిస్థితికి గల కారణాలపై ఇంకా విచారణ జరుగుతోందని, తర్వాత పూర్తి వివరాలు వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. విచారణ అనంతరమే వారి మరణాలకు గల కారణాలపై స్పష్టత వస్తుందన్నారు.

# కరాచీ వెళ్తున్న నౌకపై డ్రోన్ దాడి

### *- 23 మంది భారతీయ సిబ్బంది సురక్షితం*




రష్యా నుంచి పాకిస్తాన్‌లోని కరాచీ వెళ్తున్న నౌకపై డ్రోన్ దాడి జరిగింది. ఎంవీ బేర్యోన్ (ఐఎంఓ 9151412) అనే కార్గో నౌక రష్యాలోని నోవోరోస్సిస్క్ నుంచి పాక్‌లోని కరాచీ వెళ్తోంది. ఈ సమయంలో 23 మంది భారతీయ సిబ్బంది అందులో ఉన్నారు. నౌకలో మంటలు చెలరేగిన వెంటనే సిబ్బంది అప్రమత్తమై మంటల్ని ఆర్పేశారు. ఆ తర్వాత మరో డ్రోన్ దాడి జరిగింది. అది నౌకకు సమీపంలో పడింది. అయితే ఈ ఘటనల్లో నౌకలోని సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, అంతా సురక్షితంగా ఉన్నారని ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ మనోజ్ యాదవ్ వెల్లడించారు.

దాడి తర్వాత నౌక ఎప్పట్లాగే తన ప్రయాణాన్ని కొనసాగించిందని ఆయన వెల్లడించారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో.. వాణిజ్య నౌకలకు, నౌకలోని సిబ్బందికి భద్రత లేకుండా పోతుందని చెప్పేందుకు ఈ ఘటన మరో ఉదాహరణ అని మనోజ్ అన్నారు. అంతర్జాతీయంగా నౌకా రవాణాలో భారతీయ నావికా సిబ్బంది కీలకంగా పని చేస్తున్నారని... ఇటీవలి పరిణామాలతో వారు తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్నారని మనోజ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఘర్షణలకు ఏమాత్రం సంబంధం లేకుండా భారతీయ సిబ్బంది దాడులకు గురవుతున్నారని చెప్పారు. ఇరాన్-అమెరికా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు వాణిజ్య నౌకలపై జరిగిన అనేక దాడుల్లో భారతీయులున్నారు. పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు.

# రోహిత్ యాదవ్ దొరికిపోయాడు

## భారీ వయసు వివాదంలో యంగ్ క్రికెటర్‌పై బీసీసీఐ రెండేళ్ల వేటు




కోల్‌కతా/అలహాబాద్: వయసు ధ్రువీకరణ పత్రాల్లో తీవ్ర అవకతవకలకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో పశ్చిమ బెంగాల్ లెగ్ స్పిన్నర్ రోహిత్ యాదవ్‌పై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రెండేళ్ల పాటు కఠిన నిషేధం విధించింది. రాబోయే ఆస్ట్రేలియా అండర్-19 సిరీస్‌కు రోహిత్ ఎంపికైన కొద్ది రోజుల వ్యవధిలోనే ఈ చర్యలు తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ యాదవ్ ఇటీవల శ్రీలంక పర్యటనలో భారత అండర్-19 జట్టు తరపున ఆడి 6 వికెట్లు పడగొట్టాడు. అయితే అక్కడే ఆటగాళ్ల పత్రాలను పరిశీలించిన సమయంలో ఈ వయసు తతంగం బయటపడింది. రోహిత్ వద్ద 2007, 2009, 2010 సంవత్సరాల్లో పుట్టినట్టు మూడేసి వేర్వేరు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నాయని బీసీసీఐ విచారణలో తేలింది. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ వద్ద పుట్టిన సంవత్సరం 2007గా నమోదు చేయగా 2017, 2020ల్లో అప్‌డేట్ చేసిన ఆధార్ కార్డుల్లో 2006గా ఉంది. మళ్లీ 2021లో దానిని 2009గా మార్చడం గమనార్హం. నిషేధం అమలులోకి రావడంతో ఈ నెలాఖరులో రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా ఆసీస్‌తో జరగబోయే వన్డే, మల్టీ-డే మ్యాచ్‌లకు రోహిత్ దూరమయ్యాడు.

**సీఏబీ భారీ దర్యాప్తు: వరల్డ్ కప్ విన్నర్ సహా 62 మంది బ్లాక్‌లిస్ట్‌లో**

రోహిత్ వ్యవహారంతో అప్రమత్తమైన క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ తమ పరిధిలోని ఆటగాళ్ల డాక్యుమెంట్లను సమగ్రంగా పరిశీలించింది. ఈ విచారణలో 2026-27, 2027-28 సీజన్లకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో రోహిత్‌తో పాటు మొత్తం 62 మంది ప్లేయర్లు తప్పుడు జనన పత్రాలు సమర్పించినట్టు తేలడంతో వారందరినీ సీఏబీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఈ జాబితాలో 2022 అండర్-19 వరల్డ్ కప్ విజేత రవికుమార్ కూడా ఉన్నాడు. రవికుమార్ రికార్డుల్లో దాదాపు 45నెలల వ్యత్యాసం ఉండడం గమనార్హం. వీరితో పాటు సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ విశాల్ భట్టి వంటి ముఖ్య ఆటగాళ్లపై కూడా బెంగాల్ క్రికెట్ బోర్డు అనర్హత వేటు వేసింది. రోహిత్ యాదవ్ దొరికిపోయాడు.

## పుట్టిన రోజున గుంజీలు..

# టీమిండియా స్టార్‌కు ఎందుకీ శిక్ష..!



ఎవరైనా సరే తమ పుట్టిన రోజున ప్రత్యేకంగా ఏదైనా చేస్తారు. స్నేహితులతో, కుటుంబసభ్యులతో పార్టీ మూడ్ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంటారు. అయితే.. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం అందుకు విభిన్నం అని చెప్పాలి. ఎందుకంటే..అతడు తన బర్త్‌డే నాడు వెరైటీగా గుంజీలు తీశాడు. అలా అనీ ఈ డాషింగ్ బ్యాటర్‌కు ఎవరూ శిక్ష విధించలేదు.కోచ్ యువరాజ్‌సింగ్ అతడితో సరదాగా సిట్ అప్స్ చేయించాడు.ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతోంది. విధ్వంసక ఆటతో భారత టీ20 జట్టులో స్థిరపడిన ఓపెనర్ అభిషేక్ శర్మ తన పుట్టిన రోజునాడు గుంజీలు తీశాడు. సెప్టెంబరు 4వ తేదీన 26వ వసంతంలో అడుగుపెట్టిన అభిని.. అతడి కోచ్ యువరాజ్‌సింగ్ సరదాగా సిట్ అప్స్ చేయమన్నాడు. గురువు ఆదేశించడం..శిష్యుడు కాదనడమా అన్నట్టు టీమిండియా ఓపెనర్ ధనాధన్ గుంజీలు తీసి గురుభక్తిని చాటుకున్నాడు.

'సర్ అభిషేక్. ఈరోజు నీ జన్మదినం. ఎంతో అద్భుతమైన రోజు. నెం.1 బ్యాటర్‌గా ఎదిగిన నిన్ను నువ్వు ప్రేమించుకో. అలానే.. నీ చుట్టూ ఉన్నవాళ్లను జాగ్రత్తగా చూసుకో. ఎల్లప్పుడూ వైఫల్యాల నుంచి నేర్చుకో. ప్రతిసారీ మరింత కష్టపడు. ఎప్పటిలానే మరో ఏడాది నీవు మరిన్ని పరుగులు, సెంచరీలు సాధించాలని కోరుకుంటున్నా. ఎల్లవేళలా నీకు ప్రేమతో' అని యువరాజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియో పంచుకున్నాడు.

అయితే.. 'బర్త్ డే బాయ్ అభిషేక్‌తో గుంజీలు ఎందుకు?' అనే సందేహం వస్తోందా. అందుకు ఓ కారణముంది. ఈ ఓపెనర్ సరైన షాట్లు ఆడకపోవడంతో కోపం వచ్చిన యువరాజ్ సిట్ అప్స్ చేయించాడు. ఏదేమైనా బర్త్‌డే బాయ్ సిట్ అప్స్ చేయడం ఏంటీ.. ఏదైనా పార్టీలో స్టెప్పులు వేయాలిగానీ అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. మరికొందరేమో.. కోచ్ అంటే యువీనే.. బ్యాటర్లను సానబెడతాడు.. అప్పుడప్పుడు ఇలా సరదాగా పనులు చేయిస్తాడు అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. టీ20లో సంచలనమైన అభిషేక్.. త్వరలో జపాన్ వేదికగా జరగనున్న ఆసియా క్రీడలకు సన్నద్ధమవుతున్నాడు.

# రెజ్లర్ అశ్విని బలవన్మరణం

## ముగ్గురు పిల్లలు సహా లోయలోకి దూకిన 'మహారాష్ట్ర ఆడపులి'



ముంబై/ధారాశివ్: మైదానంలోకి దిగితే ప్రత్యర్థుల సింహస్వప్నంగా నిలిచి, 'మహారాష్ట్ర ఆడపులి' (మహారాష్ట్ర వాఘన్)గా గుర్తింపు పొందిన జాతీయ స్థాయి మహిళా రెజ్లర్ అశ్విని మనోహర్ పాల్ (30) జీవితం అత్యంత విషాదాంతమైంది. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన ముగ్గురు పసిపిల్లలతో కలిసి ఆమె 100 అడుగుల లోతైన లోయలోకి దూకి బలికావడం క్రీడా ప్రపంచాన్ని, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లా ప్రసిద్ధ నాల్దుర్గ్ కోట వద్ద ఈ ఘోరం చోటుచేసుకుంది. అశ్విని తన ముగ్గురు పిల్లలతో కలిసి కోటలోని ఎత్తైన బురుజు పైనుంచి లోయలోకి దూకింది. అశ్వినితో పాటు ఆమె ఐదేళ్ల కుమారుడు అజింక్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రెండేళ్ల కవల పిల్లల్లో ఒకరైన 'క్రాంతి' తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. తీవ్రంగా గాయపడిన మరో కుమార్తె 'వీర' ప్రస్తుతం ధారాశివ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోంది.

**అత్తింటి వేధింపులే కారణమా?**

జాతీయ స్థాయిలో 5 స్వర్ణ పతకాలు, 6 రజత పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారిణికి ఇంతటి కష్టం రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అశ్విని తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లయినప్పటి నుంచీ అల్లుడు, అతడి కుటుంబ సభ్యులు తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా తీవ్రంగా వేధించేవారని ఆరోపించారు. అత్తింటి వేధింపులు తాళలేకే తన కుమార్తె పిల్లలతో కలిసి బలవన్మరణానికి పాల్పడిందని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై నాల్దుర్గ్ పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ఒక ప్రతిభావంతురాలైన క్రీడాకారిణి ఇలా విషాదాంతమవ్వడం పట్ల క్రీడాభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.




## అకాయ్ 'అంకుల్'గా శుభ్‌మన్ గిల్

# నెట్టింట వైరల్ అవుతున్న రీల్

టీమిండియాలో స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మధ్య ప్రత్యేక అనుబంధం ఉంది. కోహ్లీనే తనకు ఆదర్శమని, మార్గదర్శం అని గిల్ చాలా సందర్భాల్లో తెలిపాడు. మైదానంలోనే కాకుండా బయట కూడా వీరిద్దరి మధ్య మంచి స్నేహబంధం ఉంది. తాజాగా విరాట్ కుమారుడు అకాయ్‌కు గిల్ 'అంకుల్'గా మారాడు. ఓ కంటెంట్ క్రియేటర్ విరాట్ కొడుకుపై చేసిన ఈ వీడియోలో గిల్ పేరు ప్రస్తావనకు వచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఓ కంటెంట్ క్రియేటర్ అకాయ్ చదుతున్న పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలిగా నటిస్తూ.. ఓ సరదా వీడియోను రూపొందించింది. అల్లరి చేస్తున్నారంటూ అకాయ్‌ను టీచర్ మందలిస్తుంది. అంతేకాక మరుసటి రోజు తల్లిదండ్రులు విరాట్ కోహ్లీ-అనుష్క శర్మను పాఠశాలకు తీసుకురావాలని అకాయ్‌కు చెప్తుంది. ఇక్కడితో ఆగకుండా.. అకాయ్ మీ అంకుల్ శుభ్‌మన్ గిల్‌ను కూడా వెంట తీసుకురావాలని సదరు టీచర్ చెప్తుంది. అందుకు అకాయ్ పాత్రలో ఉండే బాలుడు 'ఓకే మేడం' అని చెబుతాడు. ఈ ఫన్నీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియో చూసిన శుభ్‌మన్ గిల్ తెగ నవ్వుకున్నాడు. వీడియోకి కోహ్లీని ట్యాగ్ చేస్తూ.. 'భాయ్ డోంట్ వర్రీ, ఐ గాట్ యూ కవర్డ్ (బ్రదర్.. నువ్వేమీ టెన్షన్ పడొద్దు, నేను చూసుకుంటా)' అని గిల్ పోస్ట్ చేశాడు. గిల్ చేసిన ఈ కామెంట్ నెట్టింట వైరల్‌గా మారింది. క్రికెట్ అభిమానులు ఈ వీడియోపై మీమ్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ఇది అరంభం మాత్రమే..

# ఆ ఇద్దరి నుంచి చాలా నేర్చుకున్నా

**- స్మృతి మంధాన**




*మహిళల క్రికెట్‌లో పరుగుల రాణిగా అవతరించిన స్మృతి మంధాన దిగ్గజాలను వెనక్కి నెట్టేసింది. ఆసియా కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక రన్స్, ఎక్కువ శతకాలతో రికార్డు నెలకొల్పిన మంధాన.. ఇద్దరి ఆట చూసి తాను స్ఫూర్తి పొందానని చెప్పింది. భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఆస్ట్రేలియా వెటరన్ మేగ్ లానింగ్ ప్రభావం తనపై ఎంతో ఉందని చెప్పిన మంధాన.. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమేనని అంటోంది.*

*దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో శతక్కొట్టిన భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల మోత మోగించింది. శుక్రవారం హాంకాంగ్ చైనా బౌలర్లను బెంబేలెత్తించిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. పరుగుల శిఖరాన్ని అధిరోహించింది. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ రికార్డును.. అటు మేగ్ లానింగ్ అత్యధిక శతకాల రికార్డను బ్రేక్ చేసిందీ వైస్ కెప్టెన్. మ్యాచ్ అనంతరం మాట్లాడిన మంధాన ఇది ఆరంభం మాత్రమే అని చెప్పింది. భవిష్యత్తులో మరిన్ని రికార్డులను తన పేరిట రాసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంది.*

# 'స్వర్ణ' నవనీత్

## ఇండో-నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు విద్యార్థి సత్తా




*పోఖరా, నేపాల్: నేపాల్‌లోని పోఖరాలో గత నెల 17 నుంచి 23వ తేదీ వరకు జరిగిన తొలి ఇండో-నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు విద్యార్థి పాటిబండ్ల నవనీత్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించాడు. అత్యుత్తమ నైపుణ్యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన నవనీత్.. టీమ్ ఈవెంట్‌లో ఒక స్వర్ణ పతకం, వ్యక్తిగత విభాగంలో మరో స్వర్ణ పతకం సాధించి సత్తా చాటాడు. కోచ్ ఖాదర్ బాషా విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలో రెండు స్వర్ణ పతకాలు సాధించిన నవనీత్ విజయం అతని పాఠశాలతో పాటు కోచ్‌లకు, తెలుగు సమాజానికి గర్వకారణంగా నిలిచింది. యువ క్రీడాకారుడిగా అతను సాధించిన ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు స్ఫూర్తినిస్తోంది.*

చైతన్య రథం సినిమా

శనివారం 5 సెప్టెంబరు 2026 X

# మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్

**విజయ్ సేతుపతి, సాయిపల్లవితో భారీ చిత్రం ప్రకటన**



చెన్నై: భారతీయ చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ప్రముఖ స్టార్ డైరెక్టర్ మణిరత్నం తన తదుపరి కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'పొన్నియిన్ సెల్వన్', 'థగ్ లైఫ్' వంటి భారీ చిత్రాల విజయం తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి, నేచరల్ బ్యూటీ సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రకటనకు సంబంధించిన వినూత్న వీడియో గ్లింప్స్‌ను మద్రాస్ టాకీస్ నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. "జీవితం అరుదుగా తెలుపు, నలుపు రంగుల్లో ఉంటుంది. కానీ, వాటి వెనుక లక్షలాది రంగులు దాగి ఉంటాయి" అనే ఆసక్తికరమైన సందేశంతో ఈ వీడియోను పంచుకున్నారు. గ్లింప్స్ చూస్తుంటే ఈ సినిమా నేపథ్యం పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుందని స్పష్టమవుతోంది.

కథాబలం ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తమ సహజ నటనతో ప్రేక్షకులను మెప్పించే విజయ్ సేతుపతి, సాయిపల్లవి మొదటిసారి కలిసి నటిస్తుండడం... దానికి మణిరత్నం దర్శకత్వం వహిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సినిమా టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించిన పూర్తి వివరాలను ఈ నెల 7వ తేదీన వెల్లడిస్తామని నిర్మాణ సంస్థ ప్రకటించింది.

## అందరూ గురుస్వామి అని పిలుస్తున్నారు


**'ఇరుముడి' విజయంపై సాయికుమార్ ఆనందం**



తిరుమల: తాను నటించిన 'ఇరుముడి' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలవడం పట్ల ప్రముఖ సీనియర్ నటుడు, డబ్బింగ్ కింగ్ సాయికుమార్ తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకులు, అభిమానులు తనను చూసి ఎంతో ఆప్యాయంగా 'గురుస్వామి' అని పిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తన మనుమడి పుట్టువెంట్రుకలు తీయించే మొక్కు చెల్లించుకునేందుకు సాయికుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల విచ్చేశారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో సాయికుమార్ కుటుంబ సమేతంగా తిరుమల వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శ్రీవారి ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన సాయికుమార్ తన కుమారుడు, ప్రముఖ యువ కథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఆది తొలిసారిగా 'ఈగో రాజా' అనే తమిళ చిత్రంలో నటిస్తూ కోలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. తండ్రీకొడుకులిద్దరూ వరస ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, 'ఇరుముడి' చిత్ర విజయం వారి కుటుంబంలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల

**మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ**






తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్ ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈచిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ... ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలం తోపాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో త్వరలోనే టీజర్‌తోపాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## సినిమా హిట్టయ్యాకే బాలీవుడ్ పట్టించుకుంది

**'హనుమాన్ అంశ్' దర్శకుడు విశాల్ చతుర్వేది**

ఉత్తరాదిలో ఫేమస్ అయిన నీమ్ కరోలి బాబా జీవితాధారంగా తెరకెక్కిన 'హనుమాన్ అంశ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయం సాధించింది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా ఆగస్టు 7న అతి తక్కువ థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మౌత్ టాక్‌తో అనూహ్యమైన వసూళ్లను సాధిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ సినిమా హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతూ ఇప్పటివరకు రూ.72.88 కోట్ల వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అఖండ విజయంతో చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోగా... దర్శకుడు విశాల్ చతుర్వేది బాలీవుడ్ ధోరణిపై తన అసంతృప్తి వెళ్లగక్కారు. ఈ సినిమా కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరూ అండగా నిలవలేదని, సహాయం కోరితే ముఖం చాటేశారని విశాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిలబడవంటూ కొందరు ఉచిత సలహాలు ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. కానీ చిత్రం విజయం సాధించిన తర్వాతే ప్రముఖుల నుంచి ఫోన్లు, అభినందనలు వస్తున్నాయని తెలిపారు. సినిమా తొలి రోజుల్లోనే స్పందించి అభినందించిన దర్శకుడు మధుర్ భండార్కర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ, నటి కంగనా రనౌత్ ఈ చిత్రాన్ని వీక్షించి, ఇందులోని ఆధ్యాత్మిక భావనలు ఎంతో ప్రశాంతతను ఇస్తాయని ప్రశంసించినట్టు విశాల్ వెల్లడించారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఈ అపూర్వ స్పందనను దృష్టిలో ఉంచుకుని ఈ చిత్రానికి సీక్వెల్ నిర్మిస్తామని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.



## సంక్రాంతి రేసులో 'కాకా'

**హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!**

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కేఎస్ రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' (ఖూాూాఖూా) సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్ర బృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ ఈ నెల 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు, షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్ ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## కృష్ణాష్టమి స్పెషల్

# అనసూయ భక్తిపూర్వక నృత్యం

హైదరాబాద్: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ షేర్ చేసిన ఒక ప్రత్యేక నృత్య వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఎరుపు రంగు చీరలో రాధాదేవి గెటప్‌లో మెరిసిన ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో విశేషంగా ఆకట్టుకుంటున్న 'తులసి కోమలవేణి..' అనే కన్నడ భక్తిగీతానికి లాలిత్యంగా డ్యాన్స్ చేశారు. వీడియో ముగింపులో అనసూయ జత చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'కృష్ణుడికి అంతా తెలుసు.. నాకు అది చాలు' అంటూ శాంతం, సహనం, పవిత్రత, నిగ్రహం వంటి పదాలను ప్రస్తావిస్తూ ఆమె క్యాప్షన్ జోడించారు. సనాతన ధర్మం, ఇతర విషయాలపై ఇటీవల తనపై వచ్చిన విమర్శలకు నేరుగా కాకుండా ఈ భక్తిపూర్వక వీడియో ద్వారా ఆమె పరోక్షంగా చెక్ పెట్టారని ఫిల్మ్‌నగర్ వర్గాలు భావిస్తున్నాయి. సోషల్ మీడియాలో విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గని అనసూయ... కృష్ణాష్టమి వేళ ఈ వీడియోలో భక్తిభావం ప్రదర్శించి అభిమానులను అలరించారు.

